RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 18 ఆదివారం, ఫిబ్రవరి 11, 2024 పేజీలు : 4

## రూ. 2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ..

హైదరాబాద్ : రైతుల రుణమాఫీపై డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా భట్టి రైతు రుణమాఫీపై మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిన విధంగానే రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేయబోతున్నామని తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. అందుకు విధివిధానాలను రూపొందిస్తున్నాం. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామన్నారు.

# బడ్జెట్‌పై భిన్నస్వరాలు

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శనివారం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి భట్టి విక్రమార్క శాసనసభ సమావేశాల సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభు త్వం వివిధ రంగాలకు ఆశాజనకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రూ. 2,75,891 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, దానిపై భిన్న స్వరాలు విని పిస్తున్నాయి. జిల్లాకు ప్రత్యేకంగా నిధుల ప్రస్తావన లేకుండగా, గంప గుత్తగా ప్రకటించడంపై ఆయా వర్గాల ప్రజలను ఒకింత నిరాశపరిచింది.




హైదరాబాద్ ఫిబ్రవరి, 10 : అసెంబ్లీలో ఓటాన్ ఆన్ అకౌంట్ బడ్జెట్ శనివారం ప్రారంభం అయింది. తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. మార్పును కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారు. తెలంగాణ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో బడ్జెట్ ఉందన్నారు. తెలంగాణ త్యాగమూర్తులు ఏ ఆశయాలతో ఆత్మార్పణ చేశారో వాటిని ఆచరణలోకి తీసుకొస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఓటాన్ బడ్జెట్ రూ.2,75,891 కోట్లు. రెవెన్యూ వ్యయం రూ. 2,01,178 కోట్లు. మూలధన వ్యయం రూ. 29,669 కోట్లు అని భట్టివిక్రమార్క పేర్కొన్నారు.

## 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్

# 2,75,891 కోట్లు

- మూసీ ప్రాజెక్టుకు రూ.వెయ్యి కోట్లు!
- తెలంగాణ ప్రభుత్వం మూసీ ప్రాజెక్టు చేపట్టేందుకు బడ్జెట్లో రూ. 1000 కోట్లు కేటాయించింది.
- గృహజ్యోతి పథకానికి రూ. 2418 కోట్లు
- వ్యవసాయానికి రూ. 19,746 కోట్లు
- విద్యారంగానికి రూ. 21,389 కోట్లు
- వైద్యరంగానికి రూ. 11,500 కోట్లు
- గృహ నిర్మాణ రంగానికి రూ. 7,740 కోట్లు
- ఐటీ శాఖకు రూ. 774కోట్లు
- పురపాలక శాఖకు రూ. 11,692కోట్లు
- ఎస్సీ సంక్షేమ శాఖకు రూ. 21, 874 కోట్లు
- మైనారిటీ సంక్షేమానికి రూ. 2262 కోట్లు
- నీటి పారుదల రంగానికి 28,024 కోట్లు
- మండలానికి ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూల్
- పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకోసం రూ. 500 కోట్లు
- గురుకులాలకు రూ. 1146 కోట్లు
- ఉపాధి కల్పన జోన్ గా మూసీ పరీవాహక ప్రాంతం
- వర్శిటీల్లో సౌకర్యాల కోసం రూ. 500 కోట్లు
- ప్రతి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు
- రైతు బంధు ఎకరానికి ఏటా రూ. 15వేలు.
- త్వరలోనే రైతు రుణమాఫీ కార్యాచరణ
- ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్ల వ్యయం
- ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటకూ కట్టుబడి ఉన్నాం.
- అమరుల కలలను నిజం చేస్తాం
- తెలంగాణ ప్రజలలో మార్పు తీసుకొస్తాం.
- అందరినీ దృష్టిలో ఉంచుకున బడ్జెట్ ను రూపొందించాం.
- పదేళ్ల తర్వాత నిజమైన స్వేచ్ఛను చూస్తున్నాం
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేశాం.
- ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితిని తీసుకొచ్చారు.
- ఉద్యోగులు అప్పులు తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడే రోజులు తీసుకొచ్చారు.
- గత ప్రభుత్వం దళిత బంధు కోసం 17 వేల కోట్లు ఖర్చవుతుంటే, బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.
- ప్రతి పంటకూ మద్దతు ధర
- నకిలీ విత్తనాల కట్టడికి కఠిన చర్యలు
- కొందరికి భరణంగా%ా% చాలామందికి భారంగా ధరణి
- కొందరు రైతులు సొంత భూములు అమ్ముకోలేని పరిస్థితి
- రెవిన్యూ వ్యవస్థ ప్రక్షాళనకు ఐదుగురు సభ్యులతో కమిటీ వేశాం
- మహాలక్ష్మి పథకంకోసం ఆర్టీసీకి నెలకు రూ. 300 కోట్లు

## 23 శాతం బడ్జెట్ తగ్గింది...

# అబద్ధాలతో బడ్జెట్ పెట్టలేదు

## : సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ఫిబ్రవరి, 10 : అబద్ధాలతో మేము బడ్జెట్ పెట్టలేదని... మొదటి రోజే నిజం చెప్పాలనుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత సిఎం చాంబర్ లో రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బడ్జెట్ కంటే రూ.70వేల కోట్లు తగ్గించామన్నారు. ఈ సారి 23శాతం బడ్జెట్ తగ్గిందని చెప్పారు. గతంలో బడ్జెట్లు అబద్ధాలతో నడిపించారని అన్నారు. మేము మొదటి రోజే నిజం చెప్పాలి అనుకున్నామని.. అందుకే వాస్తవిక బడ్జెట్ ను ప్రవేశపెట్టామని చెప్పారు. గతంలో ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లో రూ.16వేల కోట్లు అప్పులు కట్టారని తెలిపారు. అక్కర లేకున్నా.. పిలిచిన టెండర్లు రద్దు చేస్తామని సిఎం చెప్పారు. త్వరలోనే రుణమాఫీ చేస్తామని.. దీనికోసం బ్యాంక్ లతో చర్చలు జరుగుతున్నాయన్నారు. ఇరిగేషన్ పై శ్వేత పత్రంతోపాటు కాగ్ నివేదిక అసెంబ్లీలో పెడతామని చెప్పారు. మేడిగడ్డకు ప్రతిపక్ష నాయకులను కూడా పిలుస్తామని సిఎం రేవంత్ అన్నారు. ప్రస్తుతం మేడిగడ్డపై విజిలెన్స్ విచారణ జరుగుతోందని.. తరువాత జుడిష్యల్ ఎక్వరిలో దోషులు తెలుతారన్నారు. కాళేశ్వరం టూర్ కు ప్రతిపక్ష నాయకుడుకి ఎప్పుడు టైం ఉందో చెప్పాలని.. ఒక రోజు ముందు వెనుక అయినా మేము రెడీగా ఉన్నామని సిఎం రేవంత్ అన్నారు.

## బిజెపి పాలనలో...

# దేశం అద్భుత ప్రగతి సాధించింది


న్యూఢిల్లీ ఫిబ్రవరి, 10 : ఢిల్లీ: గత 10 పదేళ్ల బిజెపి పాలనలో దేశం అద్భుత ప్రగతి సాధించిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. మా ప్రభుత్వంలో అనేక మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చామని.. దాదాపు 20 కోట్ల మందిని పేదరికాన్ని జయించారని చెప్పారు. పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు అనేక చర్యలు తీసుకున్నామని మోడీ తెలిపారు. శనివారం లోక్ సభలో ప్రధాని మాట్లాడుతూ.. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొన్నామన్నారు. కరోనా సమయంలో ఎంపీలు తమ జీతాన్ని బాధితులకు ఇచ్చి ప్రజలకు అండగా నిలబడ్డారని చెప్పారు. దేశ ప్రజలకు కోరిక మేరకు అయోధ్యలో రామమందిరం నిర్మాణానికి కృషి చేశామని చెప్పారు. కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నామన్నారు. పేపర్ లీకేజ్‌కు పాల్పడేవారికి కఠిన శిక్షలు పడేలా చట్టం తీసుకొచ్చామని.. వికసిత్ భారత్ ఫలితాలు భావితరాలకు అందుతాయని ఆయన అన్నారు. జీ20 సమావేశాలను నిర్వహించి భారత్ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేశామన్నారు. మూడోసారి కూడా మేమే అధికారంలో ఉంటామని.. ఎన్నికలు రాకమందే కొందరికి అప్పుడే టెన్షన్ మొదలైందని ప్రధాని అన్నారు.



## ఎన్నికలకు ముందే...

## : అమిత్ షా

# సిఏఏ అమలు చేస్తాం



న్యూఢిల్లీ: ఈ ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందే పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ను అమలు చేస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని, ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. "ముస్లిం సోదరులను తప్పుదారి పట్టిస్తున్నారు. సీఏఏకు వ్యతిరేకంగా రెచ్చగొడుతున్నారు. సీఏఏ పాకిస్థాన్, అఫ్గనిస్థాన్, బంగ్లాదేశ్‌ల్లో హింసను ఎదుర్కొని భారత దేశానికి వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడానికి మాత్రమే ఉద్దేశించబడింది. ఇది ఎవరి భారత పౌరసత్వానిన లాక్కోవడానికి కాదు" అని అమిత్ షా వివరించారు. సీఏఏ అమలుకు ముందు దానికి సంబంధించిన నిబంధనలను జారీ చేస్తామన్నారు. ఢిల్లీలో గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024 లో అమిత్ షా మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయేకు మొత్తం 400 స్థానాలు వస్తాయని నిర్ధారిస్తూ ఈ ఎన్నికల ఫలితాలపై ఎలాంటి సస్పెన్స్ లేదని, మళ్లీ ప్రతిపక్ష బెంచీలపై కూర్చోవాల్సి వస్తుందని కాంగ్రెస్ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా గ్రహించినట్టు పేర్కొన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేశాం. కాబట్టి దేశ ప్రజలు బీజేపీని ఆశీర్వదిస్తారని అన్నారు. జయంత్ చౌదరి నేతృత్వం లోని రాష్ట్రీయ లోక్‌దళ్, శిరోమణి అకాలీదళ్, మరికొన్ని ప్రాంతీయ పార్టీలు ఎన్డీయేలో చేరే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు.. మేం కుటుంబ నియంత్రణకు పరిధి ఉంది.దాన్ని నమ్ముతాం. కానీ రాజకీయాల్లో కాదు. అని సమాధానమిచ్చారు. మరిన్ని పార్టీలు ఎన్డీయే కూటమిలో చేరే అవకాశం ఉందని సూచించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర పై విమర్శలు సంధించారు. 1947లో దేశ విభజనకు కారణమైన ఆ పార్టీ నేతకు ఈ తరహా యాత్రతో ముందుకు వెళ్లే అర్హత లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన శ్వేతపత్రం గురించి మాట్లాడుతూ 2014లో భారత ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకుల్లో ఉందని, అంతటా కుంభకోణాలే జరిగాయని, విదేశీ పెట్టుబడులు రావడం లేదని, అప్పుడే శ్వేతపత్రం తెచ్చి ఉంటే ప్రపంచానికి తప్పుడు సందేశం వెళ్లేదని వ్యాఖ్యానించారు.

## 100 కొత్త ఆర్టీసీ బస్సులను....

# ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్ ఫిబ్రవరి, 10 : ప్రజా ప్రభుత్వం ఏర్పాడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మా ప్రభుత్వం ఇచ్చిన తొలి హామీని క్షేత్రస్థాయిలో తొలిసారి అమలు చేసింది ఆర్టీసీ కార్మికులేనన్నారు. శనివారం 100 కొత్త బస్సులను సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కా రించలేదని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు సమ్మెలు చేసినా.. కెసిఆర్ చర్చలు కూడా జరపలేదు. తెలంగాణ సాధన కోసం ఆర్టీసీ కార్మికులు పోరాటం చేశారు. మహాలక్ష్మీ పథకం కింద రూ.500 కోట్లు ఇచ్చామని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. గత ప్రభుత్వం.. రూ.2.97 లక్ష కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. ఈసారి కూడా రూ.3లక్షల కోట్లకు పైగా అంకెలతో బడ్జెట్ ను అధికా రులు తయారు చేశారని చెప్పారు. నిజంగా బడ్జెట్ లో కేటాయించిన మొత్తం నిధులు ఖర్చు చేస్తున్నారా అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అధికారులను ప్రశ్నించా రని.. గత పదేళ్లుగా అవాస్తవ లెక్కలతో బడ్జెట్ రూపొందించామని అధికారులు తెలిపినట్లు సిఎం చెప్పారు. ఇవాళ వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టామని సిఎం రేవంత్ తెలిపారు.



## మద్దూర్ అభివృద్ధికి...

# రూ.62 కోట్ల ప్రతిపాదనలు

- కాడా కింద ప్రతీ రోడ్డు డబుల్‌గా విస్తరణ
- పేట - కొడంగల్ లిఫ్టుతో లక్ష ఎకరాలకు పైగా సాగు
- జడ్పీటీసీ సభ్యుడు రఘుపతిరెడ్డి



**మద్దూర్:** మద్దూర్ పట్టణ అభివృద్ధికి రూ.62 కోట్ల ప్రతిపాదనలు కాడా అధికారికి ఇవ్వడం జరిగిందని జడ్పీటీసీ సభ్యుడు రఘునతిరెడ్డి అన్నారు. శనివారం మద్దూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ నరసింహ, మండల నాయకులు వీరేశ్‌గౌడ్, రమేష్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. కాడా కింద మండలంలోని సింగల్ రోడ్లన్నీ డబుల్‌గా మార్చేందు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ మేరకు రోడ్ల సర్వే ప్రక్రియ అధికారులు ప్రారంభించారన్నారు. గతంలో మద్దూర్‌లో మోడల్ స్కూల్ నిర్మాణానికి రేవంత్‌రెడ్డి సొంత నిధులతో తీసుకున్న ఐదెకరాల భూమిలో రూ.20 కోట్ల వ్యయంతో గురుకుల పాఠశాల, కళాశాల నిర్మాణం చేట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. అలాగే మద్దూర్‌లోని వివిధ రోడ్లను పాత బస్టాండ్ చౌరస్తా నుంచి ఒక కిలో మీటర్ నుంచి 1.5 కి.మీ మేర విస్తరణకు జరగనున్నట్లు వారు వెల్లడించారు. వీటితో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం మద్దూర్‌ను మునిసిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు డిగ్రీ కళాశాల, స్టేడియం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు వారు వెల్లడించారు. జీవో 14 కింది పేట - కొడంగల్ లిఫ్టు ఇరిగేషన్‌కు ప్రభుత్వం రూ.2,945 కోట్లు కేటాయించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాల రూపు రేఖలు మారనున్నాయన్నారు. సమావేశంలో పీఏసీఎస్ అధ్యక్షుడు నర్సింహా గౌడ్, తాలూకా అధ్యక్షుడు వీరేశ్‌గౌడ్, రమేశ్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుల జనార్ధన్, రవికుమార్, అబ్దుల్ రహీం, చంద్రమౌలి, బాబు, నిడ్జింత విజయ్ పాల్గొన్నారు.

# డ్రగ్స్‌పై పోరులో యువత చురుకుగా ఉండాలి : సందీప్ శాండిల్య



మల్కాజ్గిరి: డ్రగ్స్‌పై పోరాటంలో యువత యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేయాలని ఐపీఎస్ ఆఫీసర్ సందీప్ శాండిల్య అన్నారు. ఇవ్వాల (శనివారం) రాత్రి హైదరాబాద్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో రాచకొండ భద్రతా మండలి, రాచకొండ పోలీస్ కమిషనరేట్ సహకారంతో మత్తు పదార్థాల దుర్వినియోగం, నిరోధక సదస్సు - 2024ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ పై అవగాహన కల్పించే మార్గదర్శకాల పోస్టర్‌లను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టీఎస్ఎన్ఏబీ) డైరెక్టర్.. ఐపీఎస్ ఆఫీసర్ సందీప్ శాండిల్య మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం సమాజంపై, ముఖ్యంగా యువతపై ఎలాంటి దుష్ప్రభావం చూపుతోందో వివరించారు. డ్రగ్స్, ఇతర నిషేధిత సైకోట్రోపిక్ పదార్థాలు వాడడం ద్వారా తెలివైన విద్యార్థులు తమ విద్యతోపాటు భవిష్యత్తును ఎలా పాడు చేసుకుంటున్నారో తెలిపారు. అన్ని రకాల మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. డ్రగ్స్ పై పోరును సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ లక్ష్యాన్ని సాధించే సామాజిక ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబుప్రసంగిస్తూ.. విద్యార్థులు తమ జీవితంలో ఒక్కసారి కూడా డ్రగ్స్ ని ఉపయోగించవద్దని కోరారు. అన్ని కళాశాలలు, హాస్టళ్లలో అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి మాట్లాడుతూ.. డ్రగ్స్ అలవాటు చాలా దారుణమని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎంతో మంది అధికారులు, ఇతర విజయవంతమైన వ్యక్తులు తమ జీవితంలో ఏదైనా సాధించడానికి అనేక అడ్డంకులను ఎదుర్కొన్నారనే విషయాన్ని వివరించారు.

# బాబ్రీ మసీద్ జిందాబాద్..

## భారత్ జిందాబాద్: అసదుద్దీన్ ఓవైసీ



న్యూఢిల్లీ: ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఇవాళ లోక్‌సభలో మాట్లాడారు. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్టపై జరిగిన స్వల్ప కాలిక చర్చలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబ్రీ మసీదు జిందాబాద్.. జిందాబాద్.. భారత్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. 1992 డిసెంబర్ 16వ తేదీన జరిగిన బాబ్రీ మసీదు కూల్చివేతను పార్లమెంట్ ఖండించిందని గుర్తు చేశారు. ఆ ఘటన వల్ల వీహెచ్‌పీ లాంటి సంస్థలు వర్గ హింసకు పాల్పడ్డాయని ఆరోపించారు. బాబ్రీ మసీదు కూల్చివేతకు కారణమైన ఇద్దరు వ్యక్తులకు కేంద్ర సర్కారు భారత రత్న అవార్డులు ఇచ్చిందని ఓవైసీ ఆరోపించారు. ఇస్లామిక్ కట్టడాన్ని ధ్వంసం చేయడమే బాధాకరమని సుప్రీంకోర్టు తన తీర్పులో చెప్పినట్లు ఓవైసీ గుర్తు చేశారు. సుప్రీం తన తీర్పులో అర్కియాలజీ సర్వే శాఖ ఇచ్చిన రిపోర్టును కొట్టివేసిందన్నారు. మసీదును నిర్మించేందుకు ఆలయాన్ని కూల్చలేదని ఓవైసీ అన్నారు. ప్రధాని మోదీని ఓ ప్రశ్న వేయాలనుకుంటున్నానని, మోదీ ప్రభుత్వం కేవలం హిందువులకేనా లేదా యావత్ దేశానికా అని ఓవైసీ అన్నారు. డిసెంబర్ 6 ఘటన తర్వాత టాడా చట్టం కింద అరెస్టు అయిన యువకులు అందరూ వయసు మళ్లిన తర్వాత రిలీజైయ్యారని ఓవైసీ పేర్కొన్నారు. బాబ్రీ మసీదు జిందాబాద్.. భారత్ జిందాబాద్ అంటూ ఆయన అన్నారు.

# 13,14 తేదీల్లో ప్రధాని మోడీ దుబాయ్ పర్యటన



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ ఈనెల 13,14 తేదీల్లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆ దేశ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో ప్రధాని మోడీ భేటీ అవుతారు. ఉభయ దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావడంతోపాటు ప్రాంతీయ , అంతర్జాతీయ స్థాయిలో పరస్పర అభిప్రాయాలు విస్తరించేలా వీరి మధ్య చర్చలు జరుగుతాయి. అబుధాబీలో మొట్టమొదటి హిందూ ఆలయం బిఎపిఎస్ మందిర్‌ను ప్రధాని మోడీ ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా అక్కడి జాయేద్ స్పోర్ట్ సిటీలో హిందూ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రకటనలో పేర్కొంది. మోడీ 2015లో ప్రధాని అయిన తరువాత యుఎఇలో పర్యటించడం ఇది ఏడోసారి. యుఎఇ ఉపాధ్యక్షుడు, ప్రధాని, రక్షణ మంత్రి అయిన షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తోమ్‌ను కూడా మోడీ కలుసుకుంటారు. ఆయన ఆహ్వానంపై దుబాయ్‌లో ప్రపంచ స్థాయి సదస్సులో మోడీ పాల్గొని కీలక ఉపన్యాసం ఇస్తారు.

# మోడీ కులాన్ని ఒబిసిలో చేర్చింది కాంగ్రెస్సే: రాహుల్ కు అమిత్ షా కౌంటర్



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ కులంపై చర్చ జరగడం అత్యంత దురదృష్టకరమని కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా శనివారం వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బాహాటంగా అసత్యాలు పలకడం అలవాటు అని, ఆయన వాటిని పదే పదే వల్లె వేస్తుంటారని అమిత్ షా ఆరోపించారు. మోడీ కులాన్ని ఇతర వెనుకబడిన తరగతులు (ఒబిసిల) జాబితాలో 1994 చేర్చింది గుజరాత్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం అని, ప్రధాని కులాన్ని తమ ఒబిసి జాబితాలో కేంద్రం చేర్చింది 2000లో అని అమిత్ షా తెలియజేశారు. 'మోడీ కులాన్ని 1994 జూలై 25న ఒబిసిగా గుజరాత్‌లో చేర్చారు. ఆ సమయంలో గుజరాత్ ముఖ్యమంత్రి ఛబిల్‌దాస్ మెహతా. అధికారంలో ఉన్న పార్టీ కాంగ్రెస్. మోడీ ఒక్క ఎన్నికలో కూడా పోటీ చేయలేదు. ఆయన సంస్థ కోసం మాత్రమే పని చేస్తుండేవారు. ఆయన కులం ప్రస్తావన అసలుకే రాలేదు. ఆ తరువాత గుజరాత్ ప్రభుత్వం ఆయన కులాన్ని కేంద్ర ఒబిసి జాబితాలో చేర్చాలని సిఫార్సు చేసింది. అది చివరకు 2000లో కేంద్ర ఒబిసి జాబితాలో చేరింది. ఆ సమయంలో కూడా మోడీ ఎంపిగా లేదా ఎంఎల్ఏగా లేదా కనీసం సర్పంచ్‌గా పదవిలో లేరు.ఆయన 2001లో ముఖ్యమంత్రి అయ్యారు. ఆ వ్యక్తులకు వాస్తవాల వక్రీకరణ అలవాటు' అని అమిత్ షా న్యూఢిల్లీలో 'ఇటి నౌ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్'లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి అబద్ధాలు చెప్పడం అలవాటు అని, ఆయన వాటిని ఆ తరువాత పునరావృతం చేస్తుంటారని మంత్రి ఆక్షేపించారు. 'ఇక మోడీ కులానికి సంబంధించినంత వరకు నరేంద్ర మోడీ వంటి ప్రపంచ స్థాయి మహెూన్నత నేత కులంపై చర్చ జరగడం అత్యంత దురదృష్టకరం. కులానికి, బ్లాక్‌కు మధ్య అంతరం రాహుల్ గాంధీకి తెలియదు' అని అమిత్ షా అన్నారు. తాను ఒబిసిని అని, ఒబిసి ఒక బ్లాక్ అంతే, కులం కాదు అని మోడీ చెప్పారు అని హెూమ్ శాఖ మంత్రి తెలిపారు. ఈ విషయం రాహుల్‌కు ఆయన గురువులు బోధించి ఉండకపోవచ్చు అని అమిత్ షా అన్నారు.

'కులానికి సంబంధించినంత వరకు, సమస్త ప్రపంచం ఒక నేతగా ఆమోదించిన మోడీ వంటి గొప్ప నేత కులం గురించి ఒక ప్రశ్న లేవనెత్తినప్పుడు మేము సమాధానంఇవ్వవలసి ఉంటుంది. ఇది ప్రజాస్వామ్యం' అని అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ ఈ ప్రశ్న లేవనెత్తినందున ఒబిసి కోసం ప్రతిపక్షం ఏమి చేసిందని తాను అడగాలని అనుకుంటున్నా అని బిజెపి నేత అమిత్ షా చెప్పారు.

'కాకా కలేల్కర్ నివేదిక ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంది. వారు ఏమీ చేయలేదు. అటు పిమ్మట మండల్ కమిషన్ నివేదిక వచ్చింది. వారు ఏళ్ల తరబడి ఏమీ చేయలేదు. కాంగ్రెస్ అధికార చ్యుతి పొందేంత వరకు మండల్ కమిషన్ నివేదిక అమలు జరగలేదు' అని ఆయన విమర్శించారు. ఒబిసికి రాజ్యాంగపరమైన గుర్తింపు ఇచ్చింది మోడీ అని, ఒబిసి కమిషన్‌ను ఏర్పాటు చేసిందిన మోడీ అని హెూమ్ శాఖ మంత్రి చెప్పారు. 'అన్ని కేంద్ర పరీక్షలలో ఒబిసి కోసం రిజర్వేషన్లు తెచ్చింది మోడీ. కాంగ్రెస్ ఎల్లప్పుడూ ఒబిసి వ్యతిరేక పార్టీ' అని అమిత్ షా అన్నారు.

# మోదీ తర్వాత పిఎం అయ్యే అవకాశం వారిద్దరికే!



న్యూఢిల్లీ: మోదీ తర్వాత ప్రధానమంత్రి అయ్యే అర్హత ఎవరికి ఉంది? సిఓటర్, ఇండియా టుడే 'మూడ్ ఆఫ్ ది నేషన్' పేరిట ఈ అంశంపై సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో ఆసక్తికరమైన విషయాలు వెలువడ్డాయి. మోదీ తర్వాత హెూం మంత్రి అమిత్ షా, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దాస్ లకే ప్రధాని అయ్యే అర్హతలు ఉన్నాయని ఈ సర్వేలో పాల్గొన్న ఎక్కువమంది అభిప్రాయపడ్డారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని జాతీయ డెమోక్రటిక్ అలయన్స్ మరోసారి ఘన విజయం సాధించడం ఖాయమని ఈ సర్వేలో ఇప్పటికే వెల్లడైన విషయం తెలిసిందే. తాజాగా ఇదే సర్వేలో మరో ఆసక్తికరమైన అంశం వెలుగులోకి వచ్చింది. మోదీ తర్వాత ప్రధాని పదవిని చేపట్టే అవకాశం, అర్హత ఎవరికి ఉన్నాయన్న ప్రశ్నకు 29 శాతం మంది అమిత్ షాకు ఓటు వేయగా, 25 శాతం మంది ఆదిత్యనాథ్ కు అనుకూలంగా తీర్పు చెప్పారు. ఇదే సర్వేలో జాతీయ రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ మూడో స్థానంలో ఉన్నారు. సర్వేలో పాల్గొన్నవారిలో 16 శాతం మంది నితిన్ గడ్కరీకి ఓటు వేశారు. సిఓటర్, ఇండియా టుడే చేపట్టిన సర్వేలో ఎన్డీయే 335 సీట్లు గెలుచుకుని, మళ్లీ అధికారంలోకి వస్తుందని ఇప్పటికే వెల్లడైంది. ఇండియా కూటమికి 166 సీట్లు మాత్రమే లభిస్తాయని సర్వేలో తేటతెల్లమైంది.

# ఆస్పత్రిలో చేరిన అగ్ర నటుడు!



ప్రముఖ బాలీవుడ్ నటుడు, బిజేపి నేత మిథున్ చక్రవర్తి అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరారు. ఛాతీలో నొప్పిగా ఉండటంతో మిథున్ ను కుటుంబ సభ్యులు శనివారం ఉదయం కోల్ కతాలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. ఉదయమే తనకు గుండెలో నొప్పిగా ఉందని మిథున్ చెప్పారని, దాంతో వెంటనే ఆస్పత్రికి తరలించారని ఆయన సన్నిహితవర్గాలు తెలిపాయి. మిథున్ కి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన కాబూలీవాలా అనే బెంగాలీ మూవీలో నటించారు. ఈ మూవీ గత డిసెంబర్లో విడుదలైంది.

# ఈ శతాబ్దంలోనే మానవజాతి అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నది : ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ: మానవజాతి ఈ శతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల చివరిరోజున ప్రధాని లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లు దేశంలో సంస్కరణలు, పనితీరు, పరివర్తనతో సాగాయన్నారు. సంస్కరణలు తీసుకురావడం, పనులు చేయడం, కళ్ల ముందు మార్పు రావడం చాలా అరుదు అన్నారు. 17వ లోక్‌సభకు అవసరమైన ఆశీర్వాదాలను దేశం కొనసాగిస్తుందని తాను విశ్వసిస్తున్నానన్నారు. గతంలో లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన సుమిత్రా మహాజన్ పలు సందర్భాల్లో సరదాగా మాట్లాడే వారని.. ప్రస్తుత స్పీకర్ ఓం బిర్లా ముఖం ఎప్పుడూ నవ్వుతూ కనిపిస్తుందన్నారు. అనేక సందర్భాల్లో స్పీకర్ సభను స్ఫూర్తివంతంగా నడిపించారన్నారు. ఓపికగా, విజ్ఞతతో సభను నడిపించారని.. అందుకు రుణపడి ఉంటానన్నారు. ప్రధాని మోదీ ఐదేళ్లలో మానవ జాతి ఈ శతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొందన్న ఆయన.. ఎవరు బతుకుతారు.. ఎవరు బతకగలరు.. ఎవరైనా ఎవరినైనా కాపాడగలరో లేదో.. అనే పరిస్థితి ఎదురైందంటూ కరోనా పరిస్థితులను గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో సభకు రావడం కూడా రిస్క్‌తో పని అన్న ప్రధాని.. ఆ సమయంలోనూ సభా కార్యక్రమాలను నిర్వహించారంటూ ప్రశంసించారు. కొవిడ్ సమయంలో ఎంపీ ఫండ్స్‌ను విడిచిపెట్టే ప్రతిపాదన వచ్చిన సమయంలో ఏకగ్రీవంగా మద్దతు తెలిపారంటూ కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని, సమాజానికి విశ్వాసం కల్పించేందుకు ఎంపీలు తమ జీతాలను 30శాతం తగ్గించాలని నిర్ణయించారన్నారు. కొత్త పార్లమెంటు భవనం కావాలని అందరూ చర్చించుకున్నారని.. కానీ మీ నాయకత్వమే ఈ పనిని ముందుకు తీసుకెళ్లిందన్న ఆయన.. దాని ఫలితమే నేడు దేశానికి కొత్త పార్లమెంటు భవనం వచ్చిందన్నారు. పార్లమెంటు కొత్త భవనంలో సెంగోల్‌ను వారసత్వ సంపదగా నిలిపేందుకు, స్వాతంత్ర్య తొలి క్షణాన్ని సజీవంగా ఉంచేందుకు కృషి చేశారన్నారు. ఇది భారతదేశం రాబోయే తరాలను స్వాతంత్ర్యం తొలినాటి క్షణాలతో ఎల్లప్పుడూ అనుబంధంగా ఉంచుతుందన్నారు. ఇది దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు స్ఫూర్తినిస్తుందన్నారు. అందరి ఉమ్మడి కృషితో 17వ లోక్‌సభలో 97శాతం పని జరిగిందని.. ఇది స్వతహాగా సంతోషించదగ్గ విషయమన్నారు. ఏడు సెషన్లు 100 శాతం కంటే ఎక్కువ ఉత్పాదకతను కలిగి ఉన్నాయని.. రాత్రంతా మేల్కొని కూర్చుని ప్రతి ఎంపీ అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకునే ప్రయత్నం చేశారన్నారు. ఇంతటి విజయం సాధించిన ఎంపీలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తొలి సెషన్‌లో ఉభయ సభల్లో 30బిల్లులు ఆమోదం పొందాయని.. ఇది రికార్డు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సంబురాలు చేసుకునే అవకాశం రావడం మనందరి అదృష్టమన్నారు.

### ప్రతిపక్ష కూటమికి మరో షాక్..
### పంజాబ్‌లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్న ఆప్

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా ఏర్పాటైన 'INDIA' కూటమికి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఇప్పటికే జయంత్ సింగ్ చౌదరి నేతృత్వంలోని ఆర్ఎల్డీ ప్రతిపక్ష కూటమితో తెగదెంపులు చేసుకోనున్నట్లు సంకేతాలు ఇవ్వగా.. తాజాగా ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రివాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన ప్రకటన కూడా ఆ పార్టీ కూటమికి దూరం జరిగిందనే విషయాన్ని స్పష్టం చేసింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్ నుంచి ఎవరెన్ని స్థానాల్లో పోటీ చేయాలనే విషయంపై కాంగ్రెస్, ఆప్ నడుమ పీఠ ముడి వీడకపోవడంతో.. తాము రాష్ట్రంలోని మొత్తం 14 స్థానాల్లో బరిలో దిగుతామని కేజ్రివాల్ ప్రకటించారు. ఇదే విషయాన్ని పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్ కూడా చెప్పారు. ఈ నెలాఖరు కల్లా పంజాబ్‌లోని 13 ఎంపీ స్థానాలకు, చండీగఢ్ లోక్‌సభ స్థానానికి అభ్యర్థులను ప్రకటిస్తామని అన్నారు.

# మేడారం జాతరకు టిఎస్టిడిసి ప్యాకేజీ టూర్‌పై సందిగ్ధత!




హైదరాబాద్ : సమ్మక్క సారక్క జాతరకు రోజులు సమీపిస్తుండడంతో బస్సుల ప్యాకేజీ టూర్లపై తెలంగాణ పర్యాటకాభివృద్ధి శాఖ ( టిఎస్ టిడిసి) తర్జన భర్జన పడుతోంది. క్రితం సారి సమ్మక్క సారక్క జాతరకు తమ సంస్థ నుండి టూర్ ప్యాకేజీలు ఇచ్చి పలు బస్సులను నడిపించగా ఈ సారి ఆ పరిస్థితి కనిపించడం లేదని, ఇందుకు కారణం తెలంగాణ రాష్ట్ర ఆర్టిసి సంస్థ బస్సుల్లో మహిళలకు ఉచితంగానే ప్రయాణాలు చేసుకునేందుకు అవకాశం ఉండడమేనని చెబుతున్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు ఇప్పటికే సుమారు 30 చోట్ల హరిత హొటళ్లను ఏర్పాటు చేసుకున్న టిఎస్ టిడిసి అందుకు అనుగుణంగానే ముందుకు వెళ్లోంది కూడా. అయితే సమక్క సారలమ్మ జాతర నేపథ్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఒక నెల రోజుల ముందుగానే సమ్మక్క సారలమ్మ ఆలయ సమీపంలోని హరిత హొటల్‌ను తమ ఆధీనంలోకి తీసుకున్నారని వారు తెలిపారు.

ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎంఎల్ఏలు, కలెక్టర్లు సహా ఇతర ప్రభుత్వ అధికారులకు హరిత హొటల్‌ను బుక్ చేస్తుండడం కూడా తమ ప్యాకేజీ టూర్‌లపై ప్రభావం చూపుతోందని చెబుతున్నారు. ఉదాహరణకు మహా శివరాత్రి సందర్భంగా కీసరగుట్టలోని హరిత హటల్‌ను జిల్లా కలెక్టర్ ఆధీనంలోకి తీసుకున్నారని, ఆయా జిల్లాలోని ఎంఎల్ఏలు, మాజీ మంత్రులు ఇక్కడే ఒక రోజు పాటు మకాం వేశారని చెబుతున్నారు. ఒక్క బిఆర్ఎస్ పార్టీ నేతలే కాకుండా వివిఐపిలు, మంత్రులు, హైకోర్టు న్యాయవాదులు, జడ్జీలు కూడా హాజరై మహా శివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు చేసుకుని వెళ్లారంటున్నారు. ఇలా ముఖ్యమైన ఆలయాల వద్ద పర్యాటక శాఖ రీసార్ట్‌లు గుడికి సమీపంలో గానే ఏర్పాటు చేస్తున్నామంటున్నారు. కొన్ని చోట్ల అర కిలోమీటర్ దూరంలోనూ రెస్టారెంట్‌ల పేరిట కూడా ఏర్పాటు చేశామని అంటున్నారు. మాజీ పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పర్యాటకాభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ కూడా వరల్డ్ టూరిజం డేలో పాల్గొని తమ టూరిజం శాఖ ప్యాకేజీ టూర్లను వినియోగించుకోండని ప్రోత్సహించారన్నారు. లక్నవరం, పాకాల , ఘనపురం, ఏటూరు నాగారం తదితర టూరిస్ట్ ప్రాంతాలను సందర్శించి ఎంజాయ్ చేసుకోండంటూ కోరారని గుర్తు చేస్తున్నారు.

ఇదంతా ఒకప్పటి మాట అని.. ప్రస్తుత ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించి ముందుకు వెళ్తుండడంతో దీని ప్రభావం ప్యాకేజీ టూర్లపైనా పడే ఛాన్స్ ఉంటుందని పర్యాటకాభివృద్ధి శాఖ వర్గాలు చెబుతుండడం గమనార్హం. కాగా బిఆర్ఎస్ సర్కారు హయాంలో క్రితం సారి మేడారం జాతరకు టూర్ ప్యాకేజీలు ఇవ్వగా తమ సంస్థకు భారీగానే ఆదాయం వచ్చిందని పర్యాటకాభివృద్ధి సంస్థ అధికారులు గుర్తు చేస్తున్నారు. ఈ సారి ఆర్టిసి ఉచిత బస్సు ప్రయాణాలతో మేడారంకు తమ సంస్థ ద్వారా ప్యాకేజీ టూర్‌ల ద్వారా పర్యాటకశాఖ బస్సులను నడిపించాలా? వద్దా అన్న దానిపైనే ఇంకా నిర్ణయం తీసుకోలేదని అధికార వర్గాలు అంటున్నారు.

**ఎడ్ల బండ్ల పోయి.. అధునాతన కార్లు...**

జాతర.. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల నుండి జాతరలకు వెళ్లాలంటే తమ ఎండ్ల బండ్లను, ఎడ్లను ఎవరికి తోచిన రీతిలో వారు సర్వాంగ సుందరంగా అలంకరించుకుని జాతర్లకు వెళ్లే వారు. కానీ ఇప్పుడు జీపులు, కార్లపైనే ఎక్కువగా వస్తున్నారు. సమ్మక్క సారలమ్మ జాతరకు హైదరాబాద్‌తో పాటు వరంగల్ జిల్లా నుండి ప్రత్యేక ఆర్‌టిసి బస్సులు నడిపిస్తున్నారు. కాగా ఏవియేషన్ డిపార్ట్‌మెంట్ వారు సైతం సమక్క సారలమ్మ జాతరకు హెలీకాప్టర్ రైడ్ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా ఎవరికి తోచిన బాటలో వారు చిలకలగుట్టకు చేరుకుంటున్నారు. స్థానిక ఎంఎల్ఏ సీతక్క సైతం కోయగూడెం, రెడ్డిగూడెం సహా పలు ప్రాంతాల వరకు ప్రత్యేక బస్సులను నడిపించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారని సమాచారం.

## బండారం శ్రీకాంత్ గౌడ్ ని సన్మానించిన నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు



**ఉప్పల్, ఫిబ్రవరి 10**

:నూతనంగా నియమితులైన ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ ని నేతాజీ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ వూట్కూరి పూర్ణచంద్ర గౌడ్, కొత్త సాయి గౌడ్ అద్వర్యం లో శ్రీకాంత్ గౌడ్ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వెంకట్ గౌడ్,ఊట్కూరి సురేష్ గౌడ్, కోత విజయ్ గౌడ్, వూట్కూరి శ్రీమత్ గౌడ్,వూట్కూరి రాజు గౌడ్,వూట్కూరి రాజు గౌడ్, దంతూరి నరేందర్ గౌడ్,వూట్కూరి సాయి రామ్ గౌడ్, కె అనిల్,వూట్కూరి రాకేష్ గౌడ్,వూట్కూరి సందీప్ గౌడ్,వూట్కూరి సాయి గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అయోధ్య కు బయలుదేరిన నాచారం డివిజన్ బిజెపి నాయకులు



**ఉప్పల్, ఫిబ్రవరి 10**

అయోధ్య భవ్య రామ మందిరంలో ని బాల రాముని దర్శనానికి మల్కాజ్గిరి పార్లమెంట్ ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ రామభక్తులు,బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో అయోధ్యకు బయలుదేరారు. బాల రాముని దర్శనానికి బయలుదేరిన వారు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,మల్క ప్రకాష్, చంద్రమౌళి,రాజిరెడ్డి,మోర నర్సింహారెడ్డి, గంధమళ్ళ గోపి,వేణుగోపాల్, తండా సతీష్ గౌడ్,తండా కృష్ణా గౌడ్,అనితారెడ్డి, మంజులవాని, లావణ్య,కార్యకర్తలు, రామభక్తులు.

## మల్లెంపాటి నీలమ్మకు నివాళులర్పించిన బీ ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు



**ఏన్కూర్ ఫిబ్రవరి 10**

మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ అభిమాని మల్లెంపాటి హరి మాతృమూర్తి మల్లంపాటి నీలమ్మ మృతి చెందగా, విషయం తెలుసుకున్న జిల్లా విశాఖ కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ ఏన్కూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి నీలమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ,లచ్చగూడెం ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు రైతుబంధు మాజీ కన్వీనర్ ఎంద్రాతి మోహన్ రావు, పొన్నం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యావజ్జీవం అంటే జీవితాంతం శిక్షనా?

న్యూఢిల్లీ: యావజ్జీవ శిక్షకు సరైన నిర్వచనం కోరుతూ దాఖలైన పిటిషన్ పరిశీలనకు సుప్రీంకోర్టు అంగీకరించింది. యావజ్జీవం అంటే జీవితాంతం శిక్షనా? లేక సీఆర్పీసీ సెక్షన్ 432 కింద దాన్ని తగ్గించడం కానీ, రద్దు చేయడం కానీ చేయవచ్చా? అనే దానిపై స్పష్టత కోరుతూ చంద్రకాంత్ ఝా అనే వ్యక్తి పిటిషన్ వేశారు. 2006, 2007లలో తీహార్ జైలు బయట మూడు తలలేని మొండెంల కేసులో చంద్రకాంత్ ఝా యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్నాడు. చంద్రకాంత్ పిటిషన్‌పై స్పందన కోరుతూ జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. న్యాయవాది రిషి మల్హోత్రా ద్వారా దాఖలు చేసిన తన పిటిషన్‌లో ఐపీసీ సెక్షన్లు 302, 201 కింద తనకు శిక్ష విధించారని తెలిపారు. తనకు ట్రయల్ కోర్టు విధించిన మరణశిక్షను ఢిల్లీ హైకోర్టు గతంలో యావజ్జీవ కారాగార శిక్షగా మార్చిందని పేర్కొన్నారు. ఐపీసీలోని సెక్షన్ 302 రెండు శిక్షలను స్పష్టంగా పేర్కొన్నదని, ఒకటి మరణశిక్ష, రెండోది యావజ్జీవ కారాగార శిక్ష అని తెలిపారు. ఈ రెండు మినహా మరే ఇతర శిక్షను ఇందులో పేర్కొనలేదని తన పిటిషన్‌లో ఝా తెలిపారు. యావజ్జీవ కారాగార శిక్షను జీవితాంతం వరకు అని పరిగణించినట్లయితే.. అది దోషిగా ఆ వ్యక్తి ప్రాథమిక హక్కును ఉల్లంఘించినట్లు అవుతుందని పిటిషన్ పేర్కొన్నది.

# బిసి డిమాండ్లు పరిష్కరించని పార్టీలను ఓడిస్తాం




హైదరాబాద్ : జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బిసిలను కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో పట్టించుకోకుండా అనాధలుగా చూసిందని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. బిసి డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిసి వ్యతిరేక పార్టీలను, ప్రభుత్వాలను రాజకీయంగా బొంద పెడతామని ఆయన హెచ్చరించారు. మార్చిలో 'లక్ష మందితో' ఢిల్లీలో బహిరంగ సభ పెట్టి బిసిల తడాఖా చూపిస్తామని హెచ్చరించారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాజకీయ యాత్ర చేపట్టనున్నట్లు జాజుల వెల్లడించారు. శుక్రవారం న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన ' జాతీయ ఓబిసి సెమినార్ ' జరిగింది. ఈ సెమినార్‌కు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వం వహించగా సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా, బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కే కేశవరావు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఆంధ్రప్రదేశ్ బిసి సంఘం అధ్యక్షులు గూడూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందరభంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఓబిసిల తరపున పార్లమెంట్లో అడగాల్సిన వాళ్లు అడగడం లేదని, చేయాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వాలు చేయడం లేదని అడగాల్సిన వాళ్లు ఈడీ భయంతో పెదవులు మూసుకుంటే, చేయాల్సిన వాళ్లు ఆర్ఎస్ఎస్ భయంతో చేయడం లేదని ఆరోపించారు, ఓబిసిల అభివృద్ధిని గత 76 సంవత్సరాలుగా అన్ని రాజకీయ పార్టీలు అడ్డుకున్నాయన్నారు. పార్లమెంట్లో ఓబిసి సమస్యలపై చర్చించకుండా మెజార్టీ ప్రజలను అవమానించాయని మండిపడ్డారు. బిసి డిమాండ్లను పరిష్కరించడానికి దేశవ్యాప్తంగా బిసి ఉద్యమాన్ని రాజకీయ ఉద్యమంగా చేపడతామని అందులో భాగంగానే దేశంలో ఉన్న రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచడానికి మార్చి నెలలో ఢిల్లీ రామ్ లీలా మైదానంలో 'బిసిల జంగు సైరన్' పేరుతో లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని వెల్లడించారు. ఆ తర్వాత దేశంలోని 3,500 బిసి కులాలను ఏకం చేస్తూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బిసిల రాజకీయ బస్సు యాత్రను చేపడతామని జాజుల ప్రకటించారు. బిజెపి కాంగ్రెస్ ఇతర రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో బిసి డిమాండ్లను చేర్చాలని, అలాంటి పార్టీకె బిసిల ఓట్లు అడిగే నైతిక హక్కు ఉంటుందని స్పష్టం చేశారు.

**బిసి ఉద్యమానికి సంపూర్ణ మద్దతు : డి రాజా**

సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న బిసి ఉద్యమానికి తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. బిసి డిమాండ్ల సాధన కోసం కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచుతామన్నారు.

**బలం, బలగం ద్వారా ఒత్తిడి : కె కేశవ రావు**

బిఆర్ఎస్ పార్లమెంటరీ పక్ష నేత డాక్టర్ కేశవ రావు మాట్లాడుతూ ఏ బలం, బలగం లేని అతి తక్కువ శాతం ఉన్నోడు ధైర్యంగా ం అధికారం చేపడుతుంటే, బలం బలగం ఉండి 60 శాతం ఉన్న బిసిలు ఎందుకు వెనుకబడి ఉండాలని ప్రశ్నించారు. బిసి డిమాండ్లు పరిష్కారం కావాలంటే ధర్నాలు దరఖాస్తులతో జరుగవని ఐక్యతతో ఒక జట్టుగా ఏర్పడి రాజకీయంగా ఏకతాటిపై కొచ్చి ఓట్ల విప్లవాన్ని తేవాలని, బిసిలు సునామి సృష్టిస్తే ఢిల్లీ పాలకులు భయపడి పరిష్కరిస్తారని అన్నారు. బిసిల పోరాటం ఎన్నో సంవత్సరాలుగా ముందుకు నడిపామని ఆ వారసత్వాన్ని జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలోని బిసి సంఘాల నేతలు ముందుకు తీసుకుపోవాలని సూచించారు తన 85 ఏళ్ల జీవితంలో బిసిల హక్కుల కోసం పోరాడానని ఇంకా పోరాడుతూనే ఉంటానని ఎవరికి ఎక్కడ తలొగ్గేది లేదని అన్నారు. ప్రధానులను నిలదీసి బిసి డిమాండ్లు సాధిస్తామమన్న విశ్వాసం తమకుందని కెకె అన్నారు.

## ఉద్యోగులు పనిచేసినచోట ప్రజా మన్ననలు పొందాలి

### - జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్



**సూర్యాపేట కలెక్టరేట్, ఫిబ్రవరి 10:** ఉద్యోగస్తులకు బదిలీలు సహజమని మనం పనిచేసిన చోట సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ అన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారిగా విశిష్ట సేవలు అందించి సంగారెడ్డి జిల్లాకు బదిలీ పై వెళ్తున్న బెల్లంకొండ శ్రీధర్ గౌడ్ ఆత్మీయ వీడుకొలు సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగంలో బదిలీలు సహజమని ప్రతి ఒక ఉద్యోగి నిబద్ధతతో పని చేస్తూ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. సూర్యపేట జిల్లాలో ఉద్యాన శాఖ ద్వారా శాఖ అభివృద్ధి కి రైతుల శ్రేయస్సు కోసం శ్రీధర్ విశేషంగా కృషి చేశారాన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీధర్ గౌడ్ ను ఉద్యాన శాఖ సిబ్బంది,, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది తో పాటు వివిధ శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో పట్టుపరిశ్రమ జిల్లా అధికారి ఎస్ వీరకుమార్, ఉద్యాన అధికారులు కన్నా జగన్, స్రవంతి, అనిత, టి ఎన్ జి ఓ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, కె వి కె రైతు మిత్ర వ్యవస్థాపకులు ఉపేందర్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ మేనేజర్ జె హరీష్, సూపరిండెంట్ నరహరి, ఏవో మురళి, నరేష్, నరేందర్,ఝాన్సీ, సిబ్బంది రంగు ముత్యం రాజు, భద్రాచలం, సుధాకర్ రెడ్డి, వెంకట్ సుధాకర్, సాయి, మల్లేష్ అనిల్ సైదులు నరసింహ గణేష్ తో పాటు పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలిలో హైడ్రామా



హైదరాబాద్ : శాసనమండలిని అగౌరవ పరిచే విధంగా సిఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారని, ఆయన సభకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ సభ్యులు శుక్రవారం మండలిలో నిరసనకు దిగారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానంపై శాసనమండలిలో వాడీవేడి చర్చ జరుతుం డగా వారు నిరసనకు దిగారు. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవంత్‌రెడ్డి వెంటనే కౌన్సిల్ సభ్యులకు క్షమాపణలు చెప్పాలని అప్పటి వరకు మండలిని నిర్వహించొద్దని వారు అడ్డుకున్నారు. దీంతో గందరగోళం నెలకొంది. బిఆర్ఎస్ ఎంఎల్‌సిల నిరసనపై కాంగ్రెస్ ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి స్పందించారు. కౌన్సిల్‌ను గులాబీ పార్టీ సభ్యులు అగౌరవపరుస్తున్నారన్నారు. ఆ పార్టీ ఎంఎల్‌సిలు చేసిన ఫిర్యాదును ప్రివిలేజ్ కమిటీకి పంపారని, పెద్దల సభలో ఓపిక ఉండాలని సూచించా రు. మరో వైపు వారికి ఈ విషయంలో నిరసన చేపట్టే హ క్కు లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ నేతల చిట్టా మా దగ్గర ఉంది, ఎవరెవరి మీద ఎన్ని కేసులు ఉన్నాయో మాకు తెలుసు, అన్నీ బయటకు తీస్తామని జూపల్లి అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం తెలపకుండ అడ్డుకోవడం మంచిది కా దని, సభ గౌరవం పాటించకపోవడం సబబు కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అయినా బిఆర్ఎస్ కౌన్సిల్ పోడియాన్ని చుట్టుముట్టడంతో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి 10 నిమిషాల పా టు సభను వాయిదా వేశారు. వాయిదా అనంతరం శాసనమండలి తిరిగి ప్రారంభమైంది. ఈ క్రమంలోనే సిఎం రేవంత్‌రెడ్డి మండలి సభ్యులను అవమాన పరిచారని బిఆర్ఎస్ ఎంఎల్‌సి భానుప్రసాద్ ఆరోపించారు. వెం టనే సిఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సభ గౌరవ మర్యాదలను కాపాడాల్సిన రేవంతరెడ్డి, ఇలాంటివి మాట్లాడ కూడదని ఆయన అన్నారు. మరోసారి గులాబీ పార్టీ ఎంఎల్‌సిలు కౌన్సిల్ పోడియాన్ని చుట్టుముట్టి అందోళన చేపట్టారు.


సిఎంపై వచ్చిన ఫిర్యాదును అసెంబ్లీ సెక్రటరీకి పంపినట్లు కౌన్సిల్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి వారికి వివరించారు. అయినా వారు నిరసన ఆపకపోవడంతో మండలిని మరోసారి వా యిదా వేశారు. కాగా, బిఆర్ఎస్ ఎంఎల్‌సి మోతె శోభన్ రెడ్డి సభలోకి నల్ల కండువాలను తీసుకొస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. నల్ల కండువాలు వేసుకొని రావడానికి వేల్లేదని నిలువరించారు. దీంతో ఎంఎల్‌సిలకు, మార్షల్స్ మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నది. నిరసన తెలపడం తమ హక్కని, కావాలంటే సస్పెండ్ చేసుకోవాలంటూ ఎంఎల్‌సిలు భాను ప్రసాద్, శోభన్ రెడ్డి, తాతా మధు, మహమూద్ అలీ సభలోకి వెళ్లిపోయారు.

## సంపాదకీయం

# సూడాన్ సద్దుమణిగేదెప్పుడు?

ఐక్యరాజ్యసమితి వార్తా కథనాల ప్రకారం 15 ఏప్రిల్ 2023న ప్రత్యర్థి మిలిటరీలు సూడానీస్ ఆర్మ్డ్ ఫోర్సెస్, పారా మిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య యుద్ధం చెలరేగినప్పటి నుండి సూడాన్‌లో ఆరు మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇంకా 1.7 మిలియన్ల మంది పౌరులు దక్షిణ సూడాన్, చాడ్, ఇథియోపియా, ఈజిప్ట్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, లిబియా సరిహద్దుల్లో ఆశ్రయం పొందారు. వారి దుస్థితికి తక్షణ ప్రపంచ దృష్టి, కాల్పుల విరమణ అవసరం. ప్రజలు తమ జీవితాలను గౌరవప్రదంగా పునర్నిర్మించుకోవడానికి వీలుగా సూడాన్‌లో కాల్పుల విరమణ తక్షణమే అవసరం. ఇటువంటి విధ్వంసకర సంఘర్షణతో బాధపడుతున్న లక్షలాది మంది ప్రజల బాధలను మనం తిప్పికొట్టకూడదని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఒయం) డైరెక్టర్ జనరల్ తెలిపారు. ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ అనేది మైగ్రేషన్ రంగంలో పని చేస్తున్న ప్రధాన ఐక్యరాజ్య సమితి ఏజెన్సీ. ఈ సంస్థ అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు శరణార్థులు వలస కార్మికులతో సహా వలసదారుల కోసంకార్యాచరణ సహాయ కార్యక్రమాలను అమలు చేస్తున్నది. ఇప్పుడు గతంలో కంటే ప్రాణాలను రక్షించే మానవతా సహాయాన్ని అందించడం కొనసాగించడానికి రికవరీ, దీర్ఘకాలిక పరిష్కారాల వైపు వెళ్లడానికి మాకు అన్ని రకాల మద్దతు అవసరమని తెలిపారు. అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు, శరణార్థులు, తిరిగి వచ్చినవారు, మూడవ -దేశ పౌరులతో సహా సంఘర్షణ కారణంగా ప్రభావితమైన 1.2 మిలియన్ల మందికి మద్దతుగా ఐఒయం 2024లో 307 యు.యస్ మిలియన్ల కోసం విజ్ఞప్తిని ప్రారంభించింది. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ ఇప్పటి వరకు సూడాన్, పొరుగు దేశాలలో ఒక మిలియన్ మందికి పైగా వ్యక్తులకు, నగదు సహాయంతో, సురక్షితమైన రవాణాను సులభతరం చేసింది %--% కీలకమైన ఆరోగ్యం, రక్షణ, నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత మద్దతును కూడా అందిస్తుంది. సూడాన్‌ను పర్యవేక్షించడానికి యుయన్ హైకమిషనర్ నియమించిన మానవ హక్కుల నిపుణుడు నౌయిసర్ హింసను తక్షణమే ముగించాలని, పౌర పాలనకు మారాలని పిలుపు నిచ్చారు. కార్యాచరణ సహాయ కార్యక్రమాలను అమలు చేస్తున్నది. ఇప్పుడు గతంలో కంటే ప్రాణాలను రక్షించే మానవతా సహాయాన్ని అందించడం కొనసాగించడానికి రికవరీ, దీర్ఘకాలిక పరిష్కారాల వైపు వెళ్లడానికి మాకు అన్ని రకాల మద్దతు అవసరమని తెలిపారు. అంతర్గతంగా స్థానభ్రంశం చెందిన వ్యక్తులు, శరణార్థులు, తిరిగి వచ్చినవారు, మూడవ -దేశ పౌరులతో సహా సంఘర్షణ కారణంగా ప్రభావితమైన 1.2 మిలియన్ల మందికి మద్దతుగా ఐఒయం 2024లో 307 యు.యస్ మిలియన్ల కోసం విజ్ఞప్తిని ప్రారంభించింది. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ ఇప్పటి వరకు సూడాన్, పొరుగు దేశాలలో ఒక మిలియన్ మందికి పైగా వ్యక్తులకు, నగదు సహాయంతో, సురక్షితమైన రవాణాను సులభతరం చేసింది %--% కీలకమైన ఆరోగ్యం, రక్షణ, నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత మద్దతును కూడా అందిస్తుంది. సూడాన్‌ను పర్యవేక్షించడానికి యుయన్ హైకమిషనర్ నియమించిన మానవ హక్కుల నిపుణుడు నౌయిసర్ హింసను తక్షణమే ముగించాలని, పౌర పాలనకు మారాలని పిలుపు నిచ్చారు. సూడానీస్ ఆరమ్డ్ ఫోర్సెస్, పారా మిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య పోరాటం దేశ వ్యాప్తంగా సూడానీస్ ఆరమ్డ్ ఫోర్సెస్, పారా మిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య పోరాటం దేశ వ్యాప్తంగా వ్యాపిస్తున్నందున మానవ హక్కులు, అంతర్జాతీయ మానవతా చట్టాల ఉల్లంఘనలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. హింసను అంతం చేయడానికి, తుపాకుల నిశ్శబ్దం చేయడానికి ఇరుపక్షాల నాయకులు మరింత రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించడం చాలా కీలకం అని సూడానీస్ పౌర సమాజ ప్రతినిధులతో రెగ్యులర్ సమావేశాలలో మానవ బాధల భయంకరమైన నివేదికలను తెలియజేస్తున్నాయని ఇందులో రెండు పక్షాల ఏకపక్ష నిర్బంధ కేసులతో సహా సంఘర్షణకు సంబంధించిన వందలాది అనుమానాస్పదమైన బలవంతపు అదృశ్యాలు జరిగాయని అన్నారాయన. నౌయిసర్ జాతిపరంగా ప్రేరేపించబడిన హింస, ద్వేషపూరిత ప్రసంగాలు, ముఖ్యంగా డార్ఫర్ ప్రాంతంలో, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్, అనుబంధ అరబ్ మిలీషియా ఆఫ్రికన్ మసాలిత్ కమ్యూనిటీని లక్ష్యంగా చేసుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల నిర్బంధానికి సంబంధించిన నివేదికలు, పౌరులను పాపులర్ రెసిస్టెన్స్ గ్రూపులుగా పిలవబడే వాటిలోకి సమీకరించడం కూడా చాలా ఆందోళన కలిగిస్తుంది. మొత్తం మీద 25 మిలియన్లకు పైగా పౌరులకు 14 మిలియన్లకు పైగా పిల్లలతో సహా మానవతా సహాయం, రక్షణ అవసరం. మహిళలు, బాలికలపై లైంగిక హింసకు సంబంధించిన తీవ్ర ఆందోళనకరమైన ఖాతాలు కూడా ఉన్నాయి. వాటిలో ఎక్కువ భాగం ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ సభ్యులు, వారి అనుబంధ మిలీషియాచే నేరారోపణ చేయబడుతున్నాయి.

# అత్యున్నత గౌరవం వెనుక అంతరార్థం ఏమిటి?




సాక్షాత్తూ ప్రధానమంత్రే పార్లమెంటులో అసత్యాలూ అర్ధసత్యాలూ పావుసత్యాలూ చెప్పకూడదు కదా? బుధవారం నాడు రాజ్యసభలో అరివీరభయంకరంగా మాట్లాడుతూ, తమ ప్రభుత్వం వస్తే కానీ బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు భారతరత్న గౌరవం దక్కలేదని నరేంద్రమోదీ అన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఎప్పుడూ తమ కుటుంబం వారికే భారతరత్నలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రాధాన్యాల గురించి చర్చించవచ్చు, తప్పులేదు. కానీ, అంబేడ్కర్‌కు అత్యున్నత పౌరగౌరవ ప్రదానాన్ని తమ ఖాతాలో వేసుకోవడమే విచిత్రం. 1990 మార్చి 31 నాడు అంబేడ్కర్‌కు మరణానంతరం భారతరత్న ప్రకటించారు.

అప్పుడు కేంద్రంలో విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ నాయకత్వంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ ప్రభుత్వానికి బీజేపీ వెలుపలినుంచి మద్దతు ఇచ్చిన మాట నిజమే కానీ, ప్రభుత్వ నిర్ణయంలో వారి పాత్ర ఉందని ఎట్లా చెప్పగలం? ప్రధానిగా విపిసింగ్ సామాజిక న్యాయం గురించి పట్టింపుగా ఉన్నారు. భారతరత్నతో పాటు, పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేడ్కర్ చిత్రపటావిష్కరణ కూడా ఆ వెనువెంటనే జరిగింది. ఇందుకు దేశంలో ఆనాడు వస్తూ ఉండిన మార్పులే కారణం. దేశవ్యాప్తంగా దళిత చైతన్యం పెరుగుతున్నది, కాన్షీరామ్ ప్రభావం విస్తరిస్తున్నది. ఈ నేపథ్య కారణాలు కాదని, అప్పటికే రామజన్మభూమిలో తలమునకలై ఉన్న బీజేపీ, అంబేడ్కర్ పేరును ప్రతిపాదించిదని ఎట్లా చెప్పగలం? కాకపోతే, మండల్ నిర్ణయాన్ని వ్యతిరేకించినట్టు, అంబేడ్కర్‌కు భారతరత్నను బీజేపీ వ్యతిరేకించలేదు, అంతవరకు ఆ కీర్తిలో వాటా ఇవ్వవచ్చు. నిజంగా విపిసింగ్ భారతరత్న నిర్ణయాలలో తన ప్రమేయం ఉంటే, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు ఇమ్మని బీజేపీ చెప్పి ఉండేది. అప్పటికే లాల్ కృష్ణ ఆడ్వానీ అభినవ సర్దార్ పటేల్‌గా రూపొందుతూ ఉన్నారు. సర్దార్ పటేల్‌కు భారతరత్న ఆ మరుసటి సంవత్సరం, పి.వి. నరసింహారావు ప్రధానిగా ఉండగా ప్రకటితమైంది. రాజీవ్ గాంధీకి, జనతారాజకీయాల కురువృద్ధుడు మొరార్జీ దేశాయ్‌కు కూడా పీవీ హయాంలోనే భారతరత్నలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ నాయకపరివారానికి లేదా అస్మదీయులకు మాత్రమే అత్యున్నత పురస్కారాలు ఇచ్చాయని మోదీ అన్నమాట కూడా వాస్తవం కాదు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీలకు వారు పదవుల్లో ఉండగానే భారతరత్న ఇవ్వడం ఈ రోజు అనుచితంగా అనిపించవచ్చు కానీ, స్వాతంత్ర్యానంతర కాలపు తొలిసంవత్సరాలలో నెహ్రూకు ఉండిన జనాదరణ, బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలో ఇందిర ప్రాచుర్యం నేపథ్యంలో ఆ గౌరవాలను చూడాలి. పౌరపురస్కారాల ప్రారంభం తరువాత, మొట్టమొదటి భారతరత్న గౌరవం నోబెల్ పొందిన శాస్త్రవేత్త సి.వి. రామన్‌కు 1954లో దక్కింది. ఆ తరువాత, జాతీయోద్యమకాలానికి చెందిన అనేకమంది ప్రముఖులకు, వివిధరంగాల మేధావులకు భారతరత్నలు ఇచ్చారు. 1970 దశకం నుంచి ప్రమాణాలు పలచబడడం మొదలయింది. భారతరత్నల ప్రకటనే అరుదు అయింది. 1990 దశకం మలుపులో జరిగిన ప్రకటనలు, దేశరాజకీయాలలో వస్తున్న మార్పులకు సూచనలుగా చెప్పుకోవచ్చు. మొదటి ఎన్‌డీఏ ప్రభుత్వంలో ఆశ్చర్యకరంగా ఒక్క మితవాద రాజకీయవాదికీ భారతరత్నలు ఇవ్వలేదు.

వాజపేయి ప్రధానిగా ఉన్న కాలంలో సంగీతకళాకారులు పండిట్ రవిశంకర్, బిస్మిల్లా ఖాన్, భీమ్ సేన్ జోషి, అస్సాం ప్రజానాయకుడు గోపినాథ్ బోర్డోలోయి, నోబెల్ గ్రహీత అమర్త్య సేన్, సంపూర్ణ విప్లవ వాది జయప్రకాశ్ నారాయణ్.. వీరూ భారతరత్నలు. మొదటి, రెండో ఎన్‌డీఏ ప్రభుత్వాల మధ్య, వాజపేయికి, నరేంద్రమోదీకి మధ్య ఉన్న తేడాను భారతరత్నల ప్రదానంలో కూడా చూడవచ్చు. రావడం రావడమే వాజపేయి, మదన్ మోహన్ మాలవీయకు భారతరత్నలు ఇచ్చారు. మాలవీయ జాతీయోద్యమకాలపు మత, మితవాది. నానాజీ దేశ్‌ముఖ్‌కు ఇవ్వడం ద్వారా జనసంఘ్ కోవలోని ప్రభుత్వమే అధికారంలో ఉన్నదని, ఇది నెహ్రూ, గాంధీయేతర పరంపర అని బీజేపీ ప్రభుత్వం చాటి చెప్పింది. ఇతరులకు కూడా మోదీ హయాంలో రత్నాలు దొరకలేదని కాదు. ప్రణబ్ ముఖర్జీ, తాజాగా కర్పూరీ ఠాకూర్ బీజేపీ మార్గీయులు కారు కానీ, వారికి గౌరవం ఇచ్చిన సందర్భాలకు రాజకీయ సందర్భం ఉన్నది. ఇక లాల్ కృష్ణ ఆడ్వానీ. ఆయన భారతరత్నకు అర్హుడా కాదా? ఆయనకు ఎందుకు ఇచ్చినట్టు? వంటి చర్చలేవో మీడియాలో జరుగుతున్నాయి. ?సర్వసాధారణ అర్హతల గురించిన చర్చల వల్ల ఉపయోగం లేదు. బీజేపీ ప్రమాణాల ప్రకారమే అయినా, ఆడ్వానీని గౌరవించాలని మోదీ ప్రభుత్వం ఎందుకు అనుకున్నది అన్న ప్రశ్న రావడం అకారణం కాదు. రామమందిర ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆడ్వానీ ఎందుకు వెళ్లలేదు అన్న కుతూహలం దేశమంతా ఉన్నది. ఆయనను రావద్దన్నారని, లేదు, ఆయనే రాలేనన్నారని అనుకున్నారు. ఆయన వస్తున్నారని విశ్వహిందూపరిషత్ నేతలు చెప్పినట్టు మళ్లీ వార్తలు వచ్చాయి. రామాలయ ఉద్యమంలో ముఖ్యపాత్ర వహించిన ఆడ్వానీ, మురళీమనోహర్ జోషి ఇద్దరూ అయోధ్య కార్యక్రమంలో కనిపించలేదు. రామాలయ సాధన మోదీ విజయంగా మాత్రమే ప్రదర్శించుకోవడానికి అలనాటి నేతలను ఎడం పెట్టారని కొందరు అర్థం చేసుకున్నారు. నిజానికి, నరేంద్రమోదీకి, రామాలయ అవతరణకూ అంత పెద్ద సంబంధం ఏమీ లేదు. ప్రభుత్వం నిర్మించింది కాదు కాబట్టి, ప్రధానిగా కూడా ఆయనకు ప్రత్యక్ష ప్రమేయం ఏమీ లేదు. కానీ, మోదీ లేకపోతే రామాలయం సాధ్యమయ్యేది కాదన్న అభిప్రాయాన్ని ప్రజలందరిలోనూ కలిగించడానికి గట్టి ప్రచారమే జరిగింది. ఆ ప్రచారానికి అడ్డంకి అవుతుందని ఆడ్వానీని శ్రమతీసుకోవద్దని 'మర్యాదగా' చెప్పి ఉంటారు. తప్పేమీ లేదు. రాముడికే రాజకీయాల బెడద తప్పలేదు. మానవమాత్రులెంత? నిరాడంబరత, నిజాయితీ, సిద్ధాంతనిబద్ధత కలిగిన కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడంలో ఓబీసీల మీద దృష్టి పెట్టిన వ్యూహం తప్ప మరేమీ లేకపోవచ్చు. కానీ, ఆడ్వానీకి ఇవ్వడంలో అసలు అర్థమేమిటి? అయోధ్యకు రాకుండా ఉండి, సహకరించినందుకు భారతరత్న ఇచ్చి ఉంటారని కొందరు అనుకుంటున్నారు. కాదు, మూడు దశాబ్దాల కిందట రథయాత్ర నిర్వహించినందుకు ఇచ్చి ఉంటారని కొందరంటున్నారు. సగౌరవంగా సాగనంపడంలో మోదీ బృందం ప్రసిద్ధమయినది. క్రియాశీల రాజకీయాలలో ఇంకా కొనసాగాలన్న ఉత్సాహం, అందుకు తగ్గ శక్తీ ఉన్న వెంకయ్యనాయుడిని ఉపరాష్ట్రపతిని చేసినప్పుడు ఆయన అభిమానులు నిరుత్సాహపడ్డారు.

## అర్ధాకలి చదువులు.. దాతల కోసం ఎదురుచూపులు




**సంగారెడ్డి :** ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదో తరగతి విద్యార్థులు అర్ధాకలితోనే చదువుకోవాల్సి వస్తున్నది. ఉదయం హడావుడిగా స్పెషల్ క్లాసులకు హాజరవుతుండగా తిరిగి ఇంటికి చేరేసరికి రాత్రవుతున్నది. మధ్యాహ్న భోజనం తప్ప ఉదయం బ్రేక్‌ఫాస్ట్, సాయంత్రం స్నాక్స్ తెచుకోవడానికి సమయం లేకపోవడంతో ఆకలితో నకనకలాడుతున్నారు. విద్యార్థుల ఆకలి తీర్చేందుకు నిధుల కోసం ప్రతీ సంవత్సరం అడుక్కోవాల్సి వస్తుండడంతో ఉపాధ్యాయులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మార్చిలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు గత డిసెంబరు నుంచి స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని 239 ఉన్నత పాఠశాలల్లో 11,008 మంది విద్యార్థులు స్పెషల్ క్లాసులకు హాజరవుతున్నారు. ఉదయం పాఠశాల ప్రారంభం కావడానికి ముందు గంట, సాయంత్రం పాఠశాల ముగిసిన తర్వాత గంటన్నరకు పైగా స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయి. విద్యార్థులు ఉదయం 8.30కు పాఠశాలకు వచ్చి సాయంత్రం 6 గంటలకు తిరిగి వెళ్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా పేద, మధ్య తరగతి విద్యార్థులే చదువుకుంటారు. స్పెషల్ క్లాసులు హాజరయ్యేందుకు ఇంటి నుంచి త్వరగా బయలుదేరడంతో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ కానీ భోజనం కానీ చేయలేకపోతున్నారు. మధ్యాహ్న భోజనం స్కూళ్లలోనే చేస్తున్నా తిరిగి ఇంటికి చేరుకునే సరికి రాత్రవుతుండడంతో అప్పటి వరకు ఆకలితో నకనకలాడుతున్నారు. ప్రతీ ఏటా నిర్వహిస్తున్న స్పెషల్ క్లాస్‌లకు హాజరయ్యే విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ అందజేసేవారు. ఒక్కో విద్యార్థికి రూ.15 చొప్పున ఖర్చు చేసి బిస్కెట్లు, పండ్లు, మిక్చర్ తదితరాల్లో ఏదో ఒకటి ఇచ్చేవారు. ఇందుకోసం అవసరమైన నిధులను గత సంవత్సరం అప్పటి జిల్లా కలెక్టర్ సమకూర్చారు.

ఉదయం పాఠశాల ప్రారంభం కావడానికి ముందు గంట, సాయంత్రం పాఠశాల ముగిసిన తర్వాత గంటన్నరకు పైగా స్పెషల్ క్లాసులు జరుగుతున్నాయి.

విద్యార్థులు ఉదయం 8.30కు పాఠశాలకు వచ్చి సాయంత్రం 6 గంటలకు తిరిగి వెళ్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువగా పేద, మధ్య తరగతి విద్యార్థులే చదువుకుంటారు.

## ఆదర్శ బడి.. చదువులమ్మ ఒడి




**జఫర్‌గడ్/రఘునాథ్‌పల్లి :** గ్రామీణ విద్యార్థుల కోసం 2013లో నాటి ప్రభుత్వం మండలాల వారీగా ఆదర్శ పాఠశాలలను నెలకొల్పింది. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన అందిస్తోంది. వాటిల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశాలతో పాటు 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వాని స్తోంది.

ఇందులో 6వ తరగతిలో సీటు లభిస్తే.. ఇంటర్మీడియట్ వరకు ఎలాంటి ఖర్చు లేకుండా కార్పొరేట్ స్థాయి విద్య అందుతుంది. ఆదర్శ పాఠశాలలన్నింటికీ పక్కా భవనాలు, బాలికలకు హాస్టల్ వసతి వంటి సదుపాయాలు ఉన్నాయి. జనగామ జిల్లాలో లింగాలఘనపురం, బచ్చన్నపేట, నర్మెట, రఘునాథ్‌పల్లి, జఫర్‌గడ్, స్టేషన్‌ఘన్‌పూర్, కొడకండ్ల, జనగామ మండలంలోని చౌడారంలో మొత్తం 8 ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. ఆరు నుంచి 10వ తరగతి వరకు ప్రతీ తరగతిలో వంద సీట్ల చొప్పున ఉన్నాయి.

పాఠ్యాంశాలతో పాటు ఉపాధి అవకాశాల కల్పన కోసం ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ఆయా కోర్సుల్లో వృత్తి విద్యను సైతం అందిస్తున్నారు. ఆదర్శ పాఠశాలల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు, 7 నుంచి 10 తరగతుల వరకు ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు విద్యాశాఖ ప్రకటన జారీ చేసింది. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఈనెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఇందు కోసం విద్యా ర్థులు టీఈఎల్ఎఎన్‌జీ ఎఎన్ఎఎంఎస్.ఇజిజి. జీఓవి.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకో వాలి. 6వ తరగతిలో వంద సీట్లు, 7, 8, 9, 10 తరగతుల్లోని ఖాళీ సీట్లను ఈ ప్రవేశ పరీక్ష ద్వారా మెరిట్, రిజర్వేషన్‌ల ప్రాతిపదికన భర్తీ చేస్తారు.

ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఏప్రిల్ 7వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ఎప్రిల్ 1 నుంచి అభ్యర్థులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకో వాలి. పరీక్ష ఫలితాల ప్రకటన తరువాత అందిన మెరిట్స్ జాబితాల ప్రకారం విద్యార్థులను ఎంపిక చేస్తారు. మే 25 నుంచి 31వ తేదీ వరకు సర్టిఫికేట్ల పరిశీలన అనంతరం జూన్ 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. ప్రవేశ పరీక్ష ఆధా రంగా, మెరిట్, రిజర్వే షన్ ప్రకారం విద్యా ర్థుల ఎంపిక ఉంటుం ది. 6వ తరగతిలో ఉన్న వంద సీట్లలో 50 శాతం ఓపెన్ కేటగి రీలో భర్తీ చేస్తారు. 15 శాతం ఎస్సీలకు, 6 శాతం ఎస్టీలకు, 29 శాతం బీసీలకు సీట్లను కేటాయిస్తారు. దివ్యాంగులకు 3 శాతం కోటా ఉంటుంది. మొత్తం సీట్లలో బాలికలకు 33.3 శాతం ఉండేలా చూస్తారు. ప్రవేశ పరీక్ష ఆబ్జెకి వ్ తరహాలో ఉం టుంది. ఒక్కో ప్రశ్నకు ఒక్క మార్కు చొప్పున మొత్తం 100 ప్రశ్నలకు 100 మార్కులు ఉంటాయి. 6వ తరగ తిలో ప్రవేశానికి నిర్వ హించే పరీక్షలో 5వ తరగతి సిలబస్ నుంచి ప్రశ్నలు ఉంటాయి. తెలుగు, గణితం, పరిసరా ల విజ్ఞాన శాస్త్రం. ఇంగ్లీషు పాఠ్యాంశాల నుంచి ఒక్కో సబ్జెక్టు నుంచి 25 చొప్పున ప్రశ్నలు ఉంటాయి. అలాగే 7 నుంచి 10వ తరగతి వారికి గణితం, సామాన్య శాస్త్రం, సాంఘీక శాస్త్రం, ఇంగ్లీషు నుంచి, ఒక్కో విభాగం నుంచి 25 చొప్పున మొత్తం 100 ప్రశ్నలు, 100 మార్కుల చొప్పున ఉంటాయి. ప్రశ్నపత్రం తెలుగు, ఇంగ్లీషు మీడియంలో ఉంటుంది. పరీక్ష రెండు గంటల పాటు నిర్వహిస్తారు. క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తాం.

# రాష్ట్రాలను మున్సిపాలిటీలుగా చూస్తున్న మోడీ



చెన్నై : దేశంలో రాష్ట్రాలు వుండడం లేదా ఆ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులు వుండడం ప్రధాని నరేంద్ర మోడీకి నచ్చడం లేదని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ గురువారం వ్యాఖ్యానించారు.

న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నానుద్దేశించి స్టాలిన్ ఆన్‌లైన్‌లో ప్రసంగించారు. స్పెయిన్ పర్యటనకు వెళ్లి ఇప్పుడు వచ్చినందున కేరళ నిరసనోద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనలేకపోతున్నానని, డిఎంకె ఎంపీలు స్వయంగా వెళ్లి పాల్గొన్నారని స్టాలిన్ తెలిపారు. కేంద్రం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని, ముఖ్యమంత్రి పనరయి, ఆయన మంత్రివర్గం చేపట్టిన పోరటానికి మద్దతుగా ఉంటామని తెలిపారు. రాష్ట్రాలను, రాష్ట్ర ప్రజలను గౌరవించిన గత ప్రధానుల్లా కాకుండా మోడీ రాష్ట్రాలను మున్సిపాలిటీలుగా భావిస్తున్నారని ఆయన విమర్శించారు. వాస్తవానికి మోడీ ప్రధాని కాకముందు గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్నారని, కానీ ఆయన ప్రధాని పదవి చేపట్టిన తర్వాత చేసిన మొదటి పని రాష్ట్రాల హక్కులను లాగేసుకోవడమేనని విమర్శించారు. విద్యా హక్కులను, భాషా హక్కులను, చట్టపరమైన హక్కులను ఇలా అన్నింటినీ లాక్కుంటున్నారని అన్నారు.

ఆర్థిక వ్యవహారాల్లో కూడా రాష్ట్రాల హక్కులను లాక్కుంటున్నారని, ఇదెలా వుందంటే ఒక మనిషికి ఆక్సిజన్‌ను నిలిపివేయడంలా వుందని,. ప్రస్తుతం కేంద్రంలో బిజెపి చేస్తోందదేనని స్టాలిన్ విమర్శించారు.

జిఎస్‌టి వ్యవస్థను విధించినప్పటి నుండి అన్ని రాష్ట్రాలు కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయన్నారు. ఆ సంక్షోభాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, కానీ అలా జరగడం లేదన్నారు.


## ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన ఆప్....!



**న్యూఢిల్లీ :** మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా 'ఇండియా' ఫోరమ్ ఏర్పాటైంది. అయితే ప్రస్తుతం దేశంలోని ప్రధాన పార్టీలన్నీ భాగస్వాములైన ఈ వేదిక అసలు లక్ష్యం నెరవేరుతుందా లేదా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే ఈ వేదికలోని ప్రధాన పార్టీలన్నీ కూడా.. ఉమ్మడి నిర్ణయాలకి కాకుండా.. వాటికవే సొంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి. బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఇచ్చిన షాకే కాకుండా.. సమాజ్‌వాదీ పార్టీ కూడా షాక్ ఇచ్చింది.

'ఇండియా'లో చర్చించకుండానే.. ఎస్పీ తన ఎంపీ అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. తాజాగా 'ఇండియా'లో ప్రధాన పార్టీ అయిన ఆప్ అస్సాంలోని మూడు ఎంపీ సీట్లకు అభ్యర్థులను ప్రకటించింది. గురువారం ఢిల్లీలో ముగ్గురు అభ్యర్థుల పేర్లను ఆప్ ఎంపీ సందీప్ పాఠక్ వెల్లడించారు. అనంతరం సందీప్ పాఠక్ మీడియాతో మాట్లాడుతూ.. 'సీట్ల సర్దుబాటు విషయమై ఎప్పటినుంచో 'ఇండియా'లో చర్చలు జరుగుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలకు పెద్దగా సమయం లేదు. అభ్యర్థులను ఫైనల్ చేసి ప్రచారానికి వెళ్లాల్సి ఉంది. 'ఇండియా' ఫోరమ్ నిర్ణయాలు త్వరగా తీసుకోవాలి. మేం 'ఇండియా'తోనే ఉన్నాం. ఇండియా మాకు మద్దతు ఇస్తుందని ఆశిస్తున్నాం. పాఠక్ అన్నారు. కాగా, ఎస్పీ, ఆప్ పార్టీలు ఒకపక్క సీట్ల సర్దుబాటు విషయంపై కాంగ్రెస్‌తో చర్చలు జరుపుతూనే.. మరోపక్క అభ్యర్థులను ప్రకటించడం పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

## వీడియోలు చేస్తూ వారానికి 120 కోట్లు సంపాదిస్తున్న మహిళ



**బీజింగ్ :** ఇప్పుడంతా ఆన్‌లైన్ మాయాజాలం నడుస్తోంది. రకరకాల సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్‌లపై వీడియోలు చేస్తూ కొందరు తక్కువ సమయంలోనే ఎక్కువ సంపాదిస్తున్నారు. యూట్యూబ్, ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లో ఫాలోవర్లను పెంచుకుంటూ దండిగా ఆర్జిస్తున్నారు. చిత్రవిచిత్రమైన కాంటెంట్‌ను పోస్టు చేస్తూ ఈజీగా తమ అకౌంట్లలోకి డబ్బు వచ్చేలా చేస్తున్నారు.

ఇక చైనాకు చెందిన ఓ మహిళ .. తన వీడియోలతో కోట్లు కోట్లు తన ఖాతాలో వేసుకుంటోంది. జెంగ్ జియాంగ్ జియాంగ్ అనే మహిళ చైనా సోషల్ మీడియాలో పాపులర్. వివిధ రకాల ఉత్పత్తులను ప్రమోట్ చేస్తూ ఆమె చేసే వీడియోలు అందర్నీ అట్రాక్ట్ చేస్తున్నాయి.

టిక్‌టాక్ లాంటి డోయిన్ యాప్‌లో ఆమెకు 50 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఆ అకౌంట్‌లో ఆమె వీడియోలను పోస్టు చేస్తూ మెరుపు వేగంతో ఉత్పత్తుల్ని ప్రమోట్ చేసింది. కేవలం మూడు సెకన్లలోనే ఆమె ఎటువంటి ప్రొడక్టు అయినా ప్రమోట్ చేస్తుంది. క్షణాల్లోనే రకరకాల ఉత్పత్తులను తన వీడియోల్లో చూపిస్తుంది.

ఆ వీడియోలకు ఆమె భారీ స్థాయిలో ఆర్జిస్తున్నది. జెంగ్ ప్రతి వారం సుమారు 120 కోట్లు సంపాదిస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. ర్యాపిడ్ ఫైర్ శైలిలో ఆమె చేసే వీడియోలకు తెగ ఆదాయం వస్తోందని ఆన్‌లైన్ నిపుణులు చెబుతున్నారు.

ఆమె ప్రమోషన్ టెక్నిక్‌తో ఉత్పత్తులు కూడా చాలా వేగంగా అమ్ముడుపోతున్నట్లు తెలుస్తోంది.

## పాక్ ఎన్నికలు హింసాత్మకంకొనసాగుతున్న ఓట్ల లెక్కింపు



**ఇస్లామాబాద్ :** పొరుగుదేశం పాకిస్థాన్లో సాధారణ ఎన్నికలు హింసాత్మక వాతావరణంలో జరిగాయి. సాయుధ ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో తొమ్మిది మంది మృతి చెందారు. వీరిలో ఇద్దరు చిన్నారులు, ఆరుగురు భద్రతా సిబ్బంది ఉన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 90 వేలకు పైగా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరిగింది.

ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటల వరకు ముగిసింది. దేశవ్యాప్తంగా మొత్తం 12.85 కోట్ల మంది ప్రజలు ఓటు హక్కును కలిగి ఉన్నారు. కాగా, పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ మొదలైంది. రాత్రి వరకూ కొనసాగి నేటి ఉదయం వరకు పూర్తి ఫలితాలు వెలువడనున్నాయి. పట్టణ ప్రాంతాల్లో రాత్రి పది గంటల తర్వాత ఫలితాలు వెలువడే అవకాశమున్నదనీ, మారుమూల, గ్రామీణ ప్రాంతాల్లో ఇది

ఆలస్యం కానున్నదని ఎన్నికల అధికారులు తెలిపారు. సాధారణ ఎన్నికలకు ముందు నుంచే పాకిస్థాన్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులు పటిష్ట ఏర్పాట్లను చేశారు. బందోబస్తును కట్టుదిట్టం చేశారు. మొబైల్ ఫోన్, ఇంటర్నెట్ సర్వీసులు నిలిపివేసినట్టు తెలిసింది.

## కేంద్ర వివక్షపై సమిష్టి పోరు


న్యూఢిల్లీ: పన్ను వాటాను నిరాకరించడం, గ్రాంట్లు నిలిపివేయడం, రుణ పరిమితిని తగ్గించడం, అభివృద్ధి ప్రణాళికలను తిరస్కరించడం వంటి కేంద్ర ప్రభుత్వ దురుద్దేశపూరిత చర్యలకు వ్యతిరేకంగా ఢిల్లీలో కేరళ ప్రభుత్వం ఆందోళన నిర్వహించింది. జాతీయ నాయకులను సమీకరించి జరిపిన ఈ ఆందోళన లోక్‌సభ ఎన్నికల ముందు ప్రతిపక్షాలకు ఐక్య వేదికగా మారింది.

కేంద్రంలోని నిరంకుశ మోడీ ప్రభుత్వానికి కేరళ పోరాటం గట్టి హెచ్చరికగా నిలిచింది. జాతీయ స్థాయిలో విపక్షాల ఐక్యత ఇప్పటికీ బలంగానే ఉందన్న సందేశాన్ని యావత్ దేశానికి అందించింది. బిజెపియేతర ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలపై మోడీ ప్రభుత్వం చూపుతున్న వివక్షపై జాతీయ చర్చకు ఈ ఆందోళన తెర లేపింది. గురువారం ఉదయం కేరళ ముఖ్యమంత్రి పినర యి విజయన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, వామపక్ష నేతలు, కార్యకర్తలు కేరళ హౌస్ నుంచి పోరాట వేదిక జంతర్‌మంతర్‌కు ప్రదర్శనగా చేరుకు న్నారు. 'ఫెడరలిజాన్ని కాపాడేందుకు పోరాటం' అన్న బ్యానర్‌తో ర్యాలీ సాగింది. సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, తమిళనాడు మంత్రి పళనివేల్ త్యాగరాజ్ ర్యాలీలో పాల్గొన్నారు.




అక్కడ జరిగిన ఆందోళనకు సిపిఐ(ఎం) రాజ్యసభ పక్షనేత ఎలమరం కరీం స్వాగతం పలికారు. సిపిఐ జాతీయ కార్యదర్శి బినరు విశ్వం అధ్యక్షత వహించారు. లోక్‌సభ ఎన్నికల్లో మోడీ ప్రభుత్వంపై ఐక్యంగా పోరాడాలని ప్రతిపక్ష పార్టీల నేతలు పిలుపునిచ్చారు. బిజెపికి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో ప్రతిపక్షాల ఐక్యతకు ఈ ఆందోళనకు వేదికైంది. సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ ప్రధాన కార్యదర్శి డి రాజా, డిఎంకే ఎంపి తిరుచ్చి శివ, వికెసి ఎంపి తోల్ తిరుమావళవన్, కేరళ కాంగ్రెస్ నేత జోస్ కె మణి తదితరులు మాట్లాడారు. జాన్ బ్రిట్టాస్ వక్తలను వేదికపైకి ఆహ్వానించారు.

## అన్నదాతలపై దాష్టీకం....!



**న్యూఢిల్లీ :** డిమాండ్ల సాధన కోసం పార్లమెంట్ వైపు ప్రదర్శనగా వెళుతున్న వేలాది మంది అన్నదాతలను ఢిల్లీ-ఉత్తరప్రదేశ్ సరిహద్దులో పోలీసులు గురువారం అడ్డుకున్నారు. రాజధానిలోకి ప్రవేశించకుండా వారిని నిలువరించారు. ఆర్ఏఎఫ్, పోలీస్ సిబ్బంది నీటి ఫిరంగులు, బుల్డోజర్లు, క్రేన్లతో సరిహద్దు వద్ద మోహరించి యుద్ధ వాతావరణాన్ని తలపింపజేశారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించి రాజధానిలో ప్రవేశించే వారిని తక్షణమే అరెస్ట్ చేసి తరలించేందుకు వీలుగా బస్సులను సిద్ధంగా ఉంచారు. పార్లమెంటును ఘెరావ్ చేయాలని నోయిడా, గ్రేటర్ నోయిడాకు చెందిన 160 గ్రామాల ప్రజలు పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ, దాద్రీ నుండి తమను తరిమివేయడాన్ని వారంతా వ్యతిరేకించారు. ఎన్టీపీసీ కోసం గతంలో భూములు ఇచ్చిన రైతులందరికీ సమానంగా నష్టపరిహారం చెల్లించాలని, బాధిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, తమ కోసం ఆస్పత్రిని నిర్మించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రేటర్ నోయిడాలో ఎనిమిది రోజుల పాటు ధర్నా చేశామని, ఎన్టీపీసీ, నోయిడా అథారిటీ ప్రాంతాలలో రెండు నెలలుగా ఆందోళన చేస్తున్నామని వారు తెలిపారు.

## గ్రామాలను పట్టించుకోని నిర్మల బడ్జెట్

బడ్జెట్ రూపకల్పన అనేది ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపేదిగా ఉండాలి. అప్పుడే బడ్జెట్ ప్రయోజనం నెరవేరుతుంది. అధికార మార్పిడి జరిగిన దగ్గర నుండి పాలక ప్రభుత్వాలు బడ్జెట్లు ప్రవేశపెడుతూనే ఉన్నా ప్రజల ఏ మౌలిక సమస్యా పరిష్కారం కాలేదు. పాలక ప్రభుత్వాల వర్గ స్వభావాన్ని బట్టి బడ్జెట్ ప్రజానుకూలమా లేక వ్యతిరేకమా అన్నది వెల్లడవుతుంది. దీన్ని అర్థం చేసుకుంటేనే నేటి బడ్జెట్ స్వభావం అర్థమవుతుంది. భారత పాలక పార్టీలు, ప్రభుత్వాలు దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడే విధంగా ఎప్పుడూ బడ్జెట్‌ను రూపొందించలేదు. బడా భూస్వాముల, బడా పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. అధికార మార్పిడే ఇందుకు దోహద పడింది. నేటి తాత్కాలిక బడ్జెట్ కూడా ఆ కోవకు చెందిందే. ఎన్నికలకు కొద్ది నెలలకు ముందు ప్రవేశపెట్టేదే తాత్కాలిక బడ్జెట్. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 1-2-24న అలాంటి తాత్కాలిక బడ్జెట్‌నే ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ మొత్తం రూ. 47.66 లక్షల కోట్లు. వివిధ మార్గాల ద్వారా వచ్చే ఆదాయం 30.80 లక్షల కోట్లు. లోటు రూ. 16 కోట్లకు పైగా ఉంది.

ఇది కాకుండా కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ ప్రకారం 2023 నవంబర్ నాటికి 9.06 మిలియన్ కోట్ల ఆర్థిక లోటు ఉంది. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే రిపోర్టు ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ సంవత్సరం మోడీ ప్రభుత్వం ఎందుకనో అలా ప్రవేశపెట్టలేదు. బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేసినట్లు నిర్మలా సీతారామన్ చెప్పడం జరిగింది. అందుకు ఆ శాఖకు తాత్కాలిక బడ్జెట్‌లో రూ. 1.79 లక్షల కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. 2023 -24 బడ్జెట్‌లో కేటాయింపు రూ. 1.57 లక్షల కోట్లు. ఈ మొత్తంలో గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణం, గ్రామీణ ఉపాధి హామీ పథకం, త్రాగు నీరు, గిరిజన సంక్షేమం, ప్రధాని ఫసల్ బీమా పథకం మొదలగు వాటికి కేటాయింపులు జరిగాయి. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలైనా కోట్లాది మంది పేదలకు గృహ వసతిని పాలకులు కల్పించలేకపోయారు. రోడ్ల పక్కన, మురుగు కాల్వల పక్కన, గుడారాల్లో సంసారం సాగిస్తున్నారు. గాలి వానలకు గుడారాలు ఎగిరిపోయి తల దాచుకోవడమే సాధ్యం గాని పరిస్థితుల్లో పేదలు వున్నారు. దేశంలో ప్రభుత్వ లెక్కల ప్రకారమే కోటి 77 లక్షల మంది నిరాశ్రయులున్నారు.

18.78 మిలియన్ల ఇళ్ల కొరత వుంది. ప్రపంచంలో గృహవసతి కల్పించడంలో ఇప్పటికీ భారత దేశం బాగా వెనుకబడి వుంది. 90 మిలియన్లకు పైగా ప్రజలు ఒక డాలర్ కంటే తక్కువ సంపాదిస్తున్నారు. అలాంటి పేదలు సొంత గృహం ఎలా ఏర్పాటు చేసుకోగలరు. 2015లో మోడీ ప్రభుత్వం 30 మిలియన్ల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ప్రకటించి, దానికి ప్రధాని ఆవాస్ యోజనగా పేరు పెట్టి అది ప్రపంచం లోనే పెద్ద గృహ పథకంగా ప్రచారం చేశారు. చరణలో పథకం పూర్తి కాలేదు. పేదలకు ఇళ్లు లభించలేదు. పథకం ప్రారంభ మైన దగ్గర నుండి గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇళ్ల సంఖ్య 7 మిలియన్లుగా ఉంది. అదే క్రమంలో బలవంతంగా దేశంలో 1,77,700 ఇళ్ళు కూల్చివేశారు. దేశంలో ఇప్పటి వరకు నిర్మించిన ఇళ్ళు 2 కోట్ల 11 లక్షలు. ఇవి ప్రభుత్వ లెక్కలే. మోడీ ప్రభుత్వం గతంలో ప్రకటించిన మూడు కోట్ల ఇళ్ళకు అదనంగా మరో రెండు కోట్ల ఇళ్లు నిర్మిస్తున్నట్టు బడ్జెట్ ప్రవేశ పెడుతూ ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఇందు కోసం తాత్కాలిక బడ్జెట్‌లో రూ. 80,671 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ. 79,590 కోట్లుగా వుంది. 771 కోట్లు ఎక్కువ. బడ్జెట్ అంకెలు వల్లించడం వలన ప్రయోజనం ఏమీ ఉండదు. ప్రభుత్వాలకు ప్రజల అవసరాలను తీర్చడంలో చిత్తశుద్ధి ఉండాలి. కేటాయించిన మేరకైనా ఖర్చు చేసే ఆలోచన ఉండాలి. ఈ రెండు నేటి పాలకులకు, ప్రభుత్వాలకు లేదు. అందుకే పేదలు నేటికీ గృహ వసతిలేక అవస్థలు పడుతున్నారు.

ఈ పథకాన్ని 2- ఫిబ్రవరి 2013లో యుపిఎ ప్రభుత్వ అట్టహాసంగా ప్రారంభించింది. ఈ పథకం ద్వారా గ్రామీణ పేదల ప్రతి కుటుంబానికీ వంద రోజులు పని కల్పించడం ఈ పథకం ఉద్దేశం. నమోదు చేసుకున్న ప్రతి కుటుంబానికీ పని కల్పిస్తామని పాలకులు చెబుతున్నా ఆచరణలో నీటి బుడగలుగా తేలిపోయాయి. ఇప్పటికీ 30% మించి కుటుంబాల పని కల్పించలేదు. పని దినాలు తగ్గిపోతూ వస్తున్నాయి. 2022లో జనవరి నుండి డిసెంబర్ 15 వరకు పథకం అమలు వివరాలు ఇలా ఉన్నాయి. మొత్తం పని దినాలు 289.24 కోట్లు కాగా, జనవరిలో ఉపాధి పొందిన వారు వారు 1.99 కోట్లు. ఫిబ్రవరిలో 2.01 కోట్ల మందికి, డిసెంబర్‌లో 5.8 కోట్ల మందికి మాత్రమే పని లభించింది. పెరిగిన ఉపాధి చాలా తక్కువ. 2023 ఆర్థిక సంవత్సరంలో 6 కోట్ల 49 లక్షల కుటుంబాలు పనిని కోరగా, 5 కోట్ల 7 లక్షల కుటుంబాలకు పని లభించినట్లు తాజా ఆర్థిక సర్వే వెల్లడించింది. 2020-21లో 4.47 కోట్ల కుటుంబాల నుంచి 2021 22లో 4.02 కోట్ల కుటుంబాలకు పని కల్పన తగ్గింది. ఈ పనిలో శ్రమ దోపిడీ ఎక్కువ జరుగుతున్నది. ప్రారంభంలో నిర్దేశించిన పని పూర్తి చేసిన కూలి వానికి 145 రూపాయలు. పూర్తి చేయలేని వారికి ఆ మేరకు కూలి తగ్గుతుంది. ఆ కాలంలో వ్యవసాయ పనులకు రూ. 250 పైగా కూలి లభించింది. ప్రస్తుతం రూ. 257 కూలిగా ఉపాధి హామీ పథకం ఉంది. బయట పనులకు రూ. 400 పైగా ఇస్తున్నారు. దీన్ని గమనిస్తే కూలీలు ఎంత దోపిడీకి గురవుతున్నారో అర్థమవుతుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ పని కల్పించాలంటే బడ్జెట్లో రూ. లక్షా 80 వేల కోట్లు అవసరం. ఇంత వరకూ ఏ బడ్జెట్‌లో అంత మొత్తం కేటాయింపులు జరగలేదు. దేశం ఎంతో అభివృద్ధి చెంది చంద్ర మండలానికి రాకెట్లు పంపుతున్నామని డబ్బా కొట్టుకుంటున్న మోడీ ప్రభుత్వం దేశంలో వున్న తాగు నీటి సమస్యను మాత్రం పరిష్కరించలేకపోయింది. 2018 లెక్కల ప్రకారం దేశంలోని 75% గృహాలకు తాగునీరు అందడం లేదు.

# చెరుకు రసం తాగడం వల్ల ఏకంగా అన్ని రకాల ప్రయోజనాల...?

చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ ఇష్టపడే హెల్తీ డ్రింక్ చెరుకు రసం. ఇది కల్తీ లేని పానీయం అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఈ చెరుకు రసంలో కొద్దిగా అల్లం నిమ్మరసం కొంచెం పుదీనా వేసుకొని తాగితే ఆ టేస్ట్ వేరే లెవెల్ అని చెప్పవచ్చు.ఇలా తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది అలసటను దూరం చేయడంతో పాటు శరీరానికి కావాల్సిన శక్తిని కూడా అందిస్తుంది. ముఖ్యంగా వేసవి కాలంలో చెరుకు రసం తాగడం వల్ల శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరతాయి. ఇందులో ఉండే మెగ్నీషియం పొటాషియం, ఫాస్ఫరస్, క్యాల్షియం ఎప్పటికప్పుడు ఉత్తేజంగా ఉంచుతాయి. ఈ రసంలో ఉండే చక్కెరని శరీరం తేలికగా జీర్ణం చేసుకుంటుంది.

శరీరం డిహైడ్రేషన్ కి లోనైనప్పుడు చెరుకు రసం తాగితే తక్షణ శక్తి వచ్చి త్వరగా కోలుకుంటారు. మధుమేహం ఉన్నవారు కూడా ఈ చెరుకురసం తాగవచ్చు. ఇది దంత సమస్యలను కూడా నివారిస్తుంది. ఈ జ్యూస్ కాలేయ వ్యాధులు కామెర్ల నుంచి కాలేయానికి రక్షణ ఇస్తుంది. చెరుకు రసం శరీరం నుండి టాక్సిన్స్ ఇన్ఫెక్షన్స్ తొలగించడంలో సహాయపడే అద్భుతమైన మూత్ర విసర్జన లక్షణాలను కలిగి ఉంటుంది. చెరుకు రసం తాగడం వల్ల మూత్రనాళాల ఇన్ఫెక్షన్లు కిడ్నీలో రాళ్లు రాకుండా ఉంటాయి. ఇది కిడ్నీల సరైన పనితీరుకు దోహదపడుతుంది. మన శరీరానికి అవసరమైన పోషకాలు ఇందులో ఉన్నాయి. ఇది ఎముకలను బలపరుస్తుంది. రోగ నిరోధక శక్తిని ఉత్తేజపరిస్తోంది. జీర్ణక్రియను మెరుగు చేస్తుంది. ఒత్తిడిని తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది..ఎర్ర రక్త కణాల సంఖ్యను పెంచుతుంది. దప్పికను నివారించి వెంటనే శక్తినిస్తుంది. రక్తహీనతలు తగ్గిస్తుంది. క్యాన్సర్లను నివారిస్తుంది. స్త్రీలలో వచ్చే గర్భాదారణ సమస్యలను తొలగిస్తుంది.

మూత్ర సంబంధత ఇన్ఫెక్షన్లు తగ్గిస్తుంది. తినడం కంటే దాని జ్యూస్ తాగడం వల్ల ఎన్నో వ్యాధులకు చెక్ పెట్టవచ్చు.

ఇలా తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది అలసటను దూరం చేయడంతో పాటు శరీరానికి కావాల్సిన శక్తిని కూడా అందిస్తుంది. ముఖ్యంగా వేసవి కాలంలో చెరుకు రసం తాగడం వల్ల శరీరానికి ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరతాయి. ఇందులో ఉండే మెగ్నీషియం పొటాషియం, ఫాస్ఫరస్, క్యాల్షియం ఎప్పటికప్పుడు ఉత్తేజంగా ఉంచుతాయి.



# డార్క్ చాక్లెట్ ఆరోగ్య ప్రయోజనాలు....!



ప్రతి ఫిబ్రవరి 9 వాలెంటైన్ వీక్‌లో చాక్లెట్ డే. ఈ రోజు ప్రేమికులకు ప్రత్యేకమైన రోజు. ఈ ప్రత్యేకమైన రోజున ప్రేమికులు ఒకరికొకరు చాక్లెట్‌లను బహుమతిగా అందుకుంటారు.

ఈ రోజుల్లో చాక్లెట్లు మార్కెట్లో అనేక రకాల రుచులలో లభిస్తాయి. వాటిలో ఒకటి డార్క్ చాక్లెట్. ఇతర చాక్లెట్‌లతో పోలిస్తే డార్క్ చాక్లెట్‌లో ఎక్కువ కోకో, తక్కువ చక్కెర ఉంటుంది. ఇది కాకుండా మిల్క్ చాక్లెట్ కంటే ఎక్కువ ప్రయోజనకరమైనవి. తక్కువ తీపిగా ఉంటాయి. ఈ చాక్లెట్ డే తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. డార్క్ చాక్లెట్ తినడం వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో..?

ఎలాంటి సమస్యలను దూరం చేస్తుందో తెలుసుకుందాం. డార్క్ చాక్లెట్ రక్తపోటును తగ్గించడంలో ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో హెచ్‌డిఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచడంలో, రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ కారకాలన్నీ ఆరోగ్యకరమైన గుండెకు దోహదం చేస్తాయి. గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. డార్క్ చాక్లెట్‌లో యాంటీ ఆక్సిడెంట్లు, ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్ పుష్కలంగా ఉన్నాయని, ఇది ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి శరీరానికి సహాయపడుతుంది. ఇ0టువంటి పరిస్థితిలో ఇది గుండె సమస్యలు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్‌లో ఎక్కువ క్యాలరీలు ఉండగా ఇందులో ఎక్కువ ఫైబర్ కూడా ఉంటుంది. ఇటువంటి పరిస్థితిలో ఎవరైనా డార్క్ చాక్లెట్ తీసుకుంటే ఫైబర్ కారణంగా అతను తక్కువ ఆకలిని అనుభవిస్తారు. అనారోగ్యకరమైన చిరుతిండికి అలవాటు పడరు.డార్క్ చాక్లెట్‌లో ఉండే ఫ్లేవనాయిడ్లు మెదడులో రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తాయి. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, మెదడు పనితీరు వంటి విధులను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్ మెదడులో ఎండార్ఫిన్‌లను విడుదల చేసే సమ్మేళనాలను కలిగి ఉంటుంది. ఇది ఆనందాన్ని, మంచి భావాలను సృష్టిస్తుంది. ఇది సహజమైన యాంటీ డిప్రెసెంట్‌గా పనిచేసే సెరోటోనిన్‌ని కూడా కలిగి ఉంది. డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల శరీరంలో కార్టిసాల్ వంటి ఒత్తిడి హార్మోన్లు తగ్గుతాయి. ఇటువంటి పరిస్థితిలో ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. సడలింపు అనుభూతిని పెంచుతుంది.

# నులిపురుగులతో జర జాగ్రత్త..



రక్తహీనతకు 60 శాతం నులిపురుగులే కారణం అని డాక్టర్లు చెబుతున్నారు. సంవత్సరం పిల్లవాడి నుండి 19 సంవత్సరాల యువకుడి వరకు పొట్టలో పెరిగే పురుగులతో బాధపడుతూనే ఉంటారు. నులిపురుగులు, కొరడా పురుగులు, కొంకి పురుగులు, బద్దె పురుగులు, ఏలిక పాములు, దారపు పురుగులు లాంటివి మన పొట్టలు చేరి అనేక రోగాలకు కారణం అవుతుంటాయి. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతి ఏడాది ఫిబ్రవరి 10వ తారీఖున దేశవ్యాప్తంగా నేషనల్ డి వార్మింగ్ డే (జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం) గా జరుపుకుంటారు.

రక్తహీనత, ఆకలి మందగించడం, శారీరకంగా బలహీనులు కావడం, కడుపునొప్పి, వికారముగా ఉండడం, వాంతులు, విరోచనాలు, మలములో రక్తం రావడం, మానసిక ఆందోళన వంటి అనేక రకాల సమస్యలకు నులి పురుగులు కారణమవుతాయి. నులిపురుగుల గుడ్లు మలము ద్వారా బయటకు వచ్చి మట్టిని కలుషితం చేస్తాయని, ఈ గుడ్లు మట్టిలో లార్వాలుగా ఉంది చెందుతాయని లిల్లీ మేరి అన్నారు. పిల్లలు మట్టిలో ఆడుకోవటం, చేతులు శుభ్రంగా కడుక్కోకుండా ఆహారం తీసుకోవడం వలన ఈ గుడ్లు లార్వాలు వారి లోపలికి చేరుకుంటాయని, పిల్లల్లో చేరిన లార్వాలు, గుడ్లు, క్రిములుగా వృద్ధి చెందుతాయని, ఎదిగిన నులిపురుగులు తిరిగి గుడ్లును ఉత్పత్తి చేసి పిల్లలకు అనారోగ్యం కలిగిస్తాయి.

ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవడంతోపాటు వైద్యుల సూచనకు అనుగుణంగా ఆల్బెండజోల్ మాత్రలను క్రమం తప్పకుండా వెయ్యడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. ప్రధానంగా నులిపురుగుల భారి నుండి పిల్లలను కాపాడవచ్చు. రక్తహీనత,,పోషకాహార లోపము వంటి సమస్యలు అధిగమించవచ్చు. పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది. శారీరక, మానసిక పెరుగుదలతో పాటు వికాసం పెంపొందుతుంది. పనిచేయగలిగే సామర్థ్యం పెరుగుతుంది.

# శనగలు ఏ విధంగా తింటే ఆరోగ్యానికి మంచిది..?



శనగలలో అనేక రకాల పోషకాలు దాగి ఉన్నాయి. ఇందులో ప్రొటీన్, కార్బోహైడ్రేట్, ఐరన్, ఫైబర్, ఫోలేట్ వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఆరోగ్యనిపుణులు ప్రకారం ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండాలంటే శనగలు తీసుకోవాలి. దీని ఎక్కువగా మొలకెత్తినవి, ఉడికించి, వేయించి కూడా తీసుకుంటారు. అయితే వివిధ రకాలుగా తినడం వల్ల వివిధ ప్రయోజనాలు ఉంటాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు.

మనలో చాలా మంది వేయించిన శనగలను ఎంతో ఇష్టంగా తింటారు.

వేయించిన శనగలు ఎంతో రుచికరంగా ఉంటాయి. ఈ వేయించిన శనగలను జలబు, దగ్గు ఉన్నప్పుడు తింటారు, దీని వల్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. వేయించిన శనగలు థైరాయిడ్ రోగులకు ఎంతో మేలు చేస్తుంది. అధిక బరువు సమస్యలతో బాధపడుతున్నవారు ఈ శనగలు తినడం వల్ల ఎన్నో లాభాలు పొందుతారు. మొలకెత్తిన గింజలు తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మేలు కలుగుతుంది. దీని వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. అయితే మొలకెత్తిన శనగలు తీసుకోవడం వల్ల విటమిన్ బి కాంప్లెక్స్, ప్రొటీన్, ఫైబర్ శరీరానికి లభిస్తుంది. దీని తీసుకోవడం వల్ల కండరాలను బలంగా తయారు చేసుకోవచ్చు. మొలకెత్తిన శనగలు తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. మీరు మొలకెత్తిన శనగలు తీసుకోవడం కష్టంగా ఉంటే ఇందులోకి ఉల్లిపాయ, దోసపాయి, టొమోటో ముక్కలను కలిపి తీసుకోవచ్చు. ఉడకబెట్టిన శనగలు ఎంతో రుచికరంగా ఉంటాయి. ఇందులో ఉప్పు వేసుకుని తింటే సూపర్‌గా ఉంటుంది. అయితే కొంతమంది నెయ్యిలో తాలింపు వేసుకొని కూడా తింటారు. ఉడకబెట్టిన శనగలు తినడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీని తీసుకోవడం వల్ల ఎలాంటి అనారోగ్యసమస్యల బారిన పడకుండా ఉంటారు. దీని మీరు మీ ఆహారంలో భాగంగా కూడా తీసుకోవచ్చు. అయితే ఈ శనగలను కొంతమంది అసలు తీసుకోకుండా ఉండాలి. శనగలు ఆరోగ్యానికి మేలు చేసిన కొందమంది వీటిని తీసుకోవడం వల్ల అనారోగ్యసమస్యల బారిన పడుతుంటారు.

ఆయుర్వేద నిపుణులు ప్రకారం వాత సమస్యలు ఉన్నవారు శనగలను తీసుకోకుండా ఉండాలి. అలాగే సన్నగా, బలహీనంగా ఉన్నవారు కూడా నల్ల శనగలను తీసుకోకుండా ఉండాలి.

# పరగడుపున అల్లం రసం తాగితే..?



మామూలుగా మనం తరచుగా అల్లంని ఉపయోగిస్తూ ఉంటాం. అల్లం కూరకు రుచిని పెంచడంతోపాటు ఎన్నో రకాల ప్రయోజనాలను కూడా చేకూరుస్తుంది. ఇందులో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయి.అల్లం తరచుగా తీసుకోవడం వల్ల ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అల్లం చాలా కారంగా ఘాటుగా ఉంటుంది అన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే ఎప్పుడైనా అల్లం రసం తాగారా. ఉదయాన్నే పరగడుపున అల్లం రసం తాగడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయిట. అల్లం రసం తీసుకోవడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. నిత్యం పరగడుపున అల్లం రసం తీసుకోవడం వల్ల రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె సమస్యలు రావు. శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ పోయి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. శరీరానికి కావాల్సిన మెగ్నీషియం, పొటాషియంలో సమృద్ధిగా ఉంటాయి. అలాగే ఇవి నొప్పులును తగ్గిస్తాయి. గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. తిన్న అన్నం సులువుగా జీర్ణం అవుతుంది. శరీరంలో ఉండే విష పదార్థాలు బయటికి వెళ్లిపోతాయి. శరీరంలో ఎక్కువగా నీరు చేరుతుంటే అందుకు అల్లం రసం పరిష్కారం చూపుతోంది. చాలామంది కాల్షియం తక్కువ ఉండి కండరాలు పట్టేస్తూ ఉంటాయి. అలాంటివారు అల్లం రసం తాగితే ఫలితం ఉంటుంది. ఎందుకంటే అల్లం లో ఉండే మినరల్స్ శరీరంలోని ఎలక్ట్రోలైట్ లెవెల్స్ ను బాలన్స్ చేస్తాయి. దీంతో కండరాలు పట్టేయకుండా ఉంటాయి. అందులో పుష్కలంగా ఉండే ఆంటీ ఆక్సిడెంట్లు విటమిన్లు మినరల్స్ వృద్ధాప్య ఛాయాలను కనిపించకుండా చేస్తాయి. అల్లం రసం తాగితే ఒంట్లో అధికంగా ఉన్న నీరు బయటకు వెళ్ళిపోతుంది.

అధిక బరువు తగ్గుతారు. శరీరానికి కావాల్సిన మెగ్నీషియం, పొటాషియంలో సమృద్ధిగా ఉంటాయి. అలాగే ఇవి నొప్పులును తగ్గిస్తాయి. గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. తిన్న అన్నం సులువుగా జీర్ణం అవుతుంది.


శరీరానికి శక్తి బాగా అందుతుంది. యాక్టివ్గా ఉంటారు. ఇన్ఫెక్షన్లు ఉన్నవారు రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు అల్లం రసం తాగితే మంచి ఫలితం కనిపిస్తోంది. చర్మం వెంట్రుకలు గోళ్ళు ఆరోగ్యం బాగుంటుంది. అంతేకాదు వయసు మీద పడడం వల్ల వృద్ధాప్య ఛాయలు కనిపిస్తూ ఉంటాయి. అయితే పరిగడుపున అల్లం రసం తీసుకున్నట్లయితే ఎప్పుడు యవ్వనంగా కనిపిస్తారు.

# బార్లీ వాటర్ తాగడం వల్ల కలిగే లాభాలు.....!



బార్లీ వాటర్ తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. ముఖ్యంగా ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఇతర పోషకాలు పుష్కలంగా లభిస్తాయి.జీర్ణవ్యవస్థతో బాధపడుతున్నవారు ప్రతిరోజు ఉదయం బార్లీ నీరు తాగడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది.బార్లీ వాటర్ కేవలం జీర్ణవ్యవస్థ సమస్యలు మాత్రమే కాకుండా అధిక రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్ నియంత్రలో కూడా ఎంతో మేలు చేస్తుంది. క్రమం తప్పకుండా బార్లీ నీరు తాగడం వల్ల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు.


# మగవారు బొప్పాయి తింటున్నారా...?



బొప్పాయి తినడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. బొప్పాయిలో ఎన్నో రకాల పోషకాలు విటమిన్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తరచూ బొప్పాయిని తీసుకోవడం వల్ల ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాగే బొప్పాయి ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. మామూలుగా మీరు ఏ పండ్లు తీసుకున్న తీసుకోకపోయినా కూడా బొప్పాయిని మాత్రం అస్సలు నిర్లక్ష్యం చేయకూడదు. ప్రస్తుత రోజుల్లో మార్కెట్లో ఏడాది మనకు బొప్పాయి పండ్లు లభిస్తూనే ఉంటాయి. ముఖ్యంగా స్త్రీలతో పోల్చుకుంటే మగవారు బొప్పాయి తినడం వల్ల ఎన్నో రకాల మార్పులు వస్తాయి. ఇది ఒక దివ్య ఔషధంగా పనిచేస్తుంది. మరి బొప్పాయి పండు తినడం వల్ల శరీరానికి ఎలాంటి పోషకాలు అందుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పండ్లను ఎక్కువగా తీసుకునే వాళ్ళు అందంగా కూడా ఉంటారు. బొప్పాయి అనారోగ్య సమస్యలకు ఒక మంచి ఔషధంగా పనిచేస్తుంది. ప్రతిరోజు బొప్పాయి తీసుకోవడం వల్ల మన శరీరానికి కలిగే అద్భుతమైన హెల్త్ బెనిఫిట్స్ గురించి ఈరోజు తెలుసుకుందాం. ఈ బొప్పాయి లో మెగ్నీషియం అండ్ పోషకాలు పుష్కలంగా దొరుకుతాయి. ముఖ్యంగా బొప్పాయి పండ్లు మనకి ఫైబర్ ఎక్కువగా లభిస్తుంది. మన శరీరం చాలా త్వరగా గ్రహించడం జరుగుతుంది. కాబట్టి మన శరీరంలో ఉండేటువంటి ప్రతి ఒక్క హెల్త్ ఫంక్షన్ అనేది సజావుగా జరుగుతుంది. ప్రతిరోజు మీరు క్రమం తప్పకుండా బొప్పాయి తీసుకుంటే ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు దొరుకుతాయి. కాబట్టి ఈ ఫ్రూట్స్ ని మీరు భోజనం తర్వాత తీసుకుంటే మీ జీర్ణ వ్యవస్థ అనేది బాగా మెరుగవుతుంది. మంచి ఇమ్యూనిటీ బూస్టర్లు లేవంటే అతిశయోక్తి కాదు. బొప్పాయి పండు అన్ని కాలాల్లో అందరూ మధుమేహ వ్యాధిగ్రస్తుల సైతం తినగలిగిన పండు ఇది మన శరీరానికి కావలసిన ఎన్నో పోషకాలను అందిస్తాయి.

# దిగిరాని వడ్డీ రేట్లుఆరోసారి యథాతథం....

ముంబయి : గరిష్ట స్థాయికి చేర్చిన కీలక వడ్డీ రేట్లను తగ్గించడానికి ఆర్‌బిఐ మరోమారు నిరాకరించింది. వరుసగా ఆరోసారి మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి) ద్రవ్య పరపతి సమీక్షలోనూ రెపో రేటును యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించింది. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన మూడు రోజుల పాటు సాగిన ఎంపిసి భేటీ వివరాలను గురువారం ఆయన మీడియాకు వెల్లడించారు.
రెపోరేటును 6.5 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించింది. దాదాపు రెండేళ్ల నుంచి పెరుగుతూ వచ్చిన వడ్డీ రేట్లు గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. దీంతో గత ఏడాది ఫిబ్రవరి నుంచి రెపోరేటులో ఎలాంటి మార్పు చేయడం లేదు. తాజా నిర్ణయంతోనూ ఆరో సారి వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించినట్లయ్యింది. విశ్లేషకుల అంచనాలను మించి భారత వృద్ధి రేటు నమోదవుతుందని శక్తికాంత దాస్ అన్నారు. దేశీయంగా ఆర్థిక కార్యకలాపాలు బలంగా ఉన్నాయన్నారు.
ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి నియంత్రించాలనే లక్ష్యానికి అనుగుణంగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఆహార ధరలపై ఒత్తిళ్లను ద్రవ్య పరపతి విధాన కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుందన్నారు. వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ భారత ఆర్థిక కార్యకలాపాలు మెరుగ్గానే ఉంటాయని అంచనా వేశారు. ప్రభుత్వ మద్దతుతో పెట్టుబడులు పుంజుకుంటున్నాయన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ వినిమయం బాగానే ఉందన్నారు. వచ్చే 2024-25కు భారత జిడిపి 7 శాతం పెరగొచ్చని అంచనా వేశారు. ప్రస్తుత 2023-24లో రిటైల్ ద్రవ్యోల్బణం సూచీ 5.4 శాతంగా, వచ్చే 2014-15లో 4.5 శాతంగా ఉండొచ్చన్నారు.
గడిచిన ఏడాది కాలంలో రూపాయి విలువ ఒడిదొడుకులను ఎదుర్కొందన్నారు. డిజిటల్ చెల్లింపుల సంస్థ పేటియం నిరంతరం ఉల్లంఘనలకు పాల్పడిందని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. అయితే ఆ సంస్థ అంశంలో వ్యవస్థాగతంగా ఎలాంటి లోపాలు లేవన్నారు. తరచుగా నిబంధనలను ఉల్లంఘించటం వల్లనే చర్యలు తీసుకోవాల్సి వచ్చిందన్నారు. సమస్య తీవ్రతను బట్టే చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. వినియోగదారుల ప్రయోజనాల పరిరక్షణ కోసమే పేటియంపై ఆంక్షలు విధించాల్సి వచ్చిందన్నారు.




## స్వదేశీ పరిజ్ఞానంతో ఆటోమాటిక్ రిగ్గులు....



**హైదరాబాద్ :** అత్యంత అధునాతనమైన హైడ్రాలిక్ వర్క్ ఓవర్ రిగ్‌లను పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేయటం పట్ల కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి హర్షం వ్యక్తం చేసారు.
ఈ రిగ్గులను నిర్మిస్తున్న మెఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) దాని అనుబంధ సంస్థ డ్రిల్‌మెక్‌లను అయన ప్రశంసించారు. గోవాలో జరుగుతున్న ఇండియా ఎనర్జీ వీక్ 2024లో ఎంఇఐఎల్ దాని అనుబంధ సంస్థ డ్రిల్ మెక్ ఎస్‌పిఎ స్వదేశీ పరిజ్ఞానంతో ఆటోమేటిక్ పద్ధతిలో పనిచేసే హెచ్‌హెచ్ 150 హైడ్రాలిక్ వర్క్ ఓవర్ రిగ్‌ను ప్రదర్శించినట్లు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ రిగ్‌ను కేంద్ర మంత్రి పూరితో కలిసి ఎంఇఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పివి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ రిగ్ పని తీరును కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారని ఆ సంస్థ తెలిపింది.
ఇటలీ సంస్థ సహకారంతో అత్యుత్తమమైన భద్రతా ప్రమాణాలతో 55 శాతం స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత అధునాతనమైన, భద్రతా పరమైన రిగ్‌ను ఈ ప్రదర్శనలో చూడటం సంతోషంగా ఉందని మంత్రి ట్వీట్ చేశారు. తాము 20 అత్యాధునిక రిగ్గులను ఒఎన్‌జిసికి సరఫరా చేస్తున్నామని ఎంఇఐఎల్ ఎండి పివి కృష్ణారెడ్డి తెలిపారు.

## దేశంలో వన్ నేషన్ –వన్ ఇన్‌కమ్ ట్యాక్స్ అమలులోకి వస్తుందా?

ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ సుల్తా దేవ్ దేశంలో వన్ నేషన్ వన్ ప్రబలంగా ఉంటే, వన్ నేషన్ వన్ ఇన్‌కమ్ ట్యాక్స్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుతం కొత్త ఆదాయపు పన్ను, పాత ఆదాయపు పన్ను విధానం అమలులో ఉందని, దీని కారణంగా పన్ను చెల్లింపుదారులలో చాలా గందరగోళం నెలకొందని ఆయన అన్నారు. పరోక్ష పన్ను విధించేందుకు వన్ నేషన్ వన్ ట్యాక్స్ అనే సూత్రం ఆధారంగా జూలై 1, 2017 నుండి దేశంలో జిఎస్‌టి అమలు చేయబడింది. ఇప్పుడు వస్తువులు, సేవలపై ఒకే పన్ను వసూలు చేస్తున్నారు. అంటే ఇప్పుడు దేశంలో వన్ నేషన్ వన్ ఇన్‌కమ్ ట్యాక్స్ అమలు కాబోతోందా?
నిజానికి ఈ ప్రశ్న పార్లమెంటులో తలెత్తింది. ఈ ప్రశ్నను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాజ్యసభలో సమాధానంగా నేరుగా ఏమీ చెప్పలేదు కానీ.. ఈ అంశంపై చర్చకు సిద్ధమని సభకు తెలిపారు. 6 ఫిబ్రవరి 2024న రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎంపీ సుల్తా దేవ్ దేశంలో వన్ నేషన్ వన్ %+రూ% ప్రబలంగా ఉంటే, వన్ నేషన్ వన్ ఇన్‌కమ్ ట్యాక్స్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.



## ఎల్ఐసి క్యూ3 లాభాల్లో 49 శాతం వృద్ధి

న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 49 శాతం వృద్ధితో రూ.9,444 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.6,334 కోట్ల లాభాలు ఆర్జించింది.
ఇదే సమయంలో రూ.1.11 లక్షల కోట్లుగా ఉన్న నికర ప్రీమియం ఆదాయం.. గడిచిన క్యూ3లో 5 శాతం పెరిగి రూ.1.17 లక్షల కోట్లకు చేరింది. 2023-24కు గాను ప్రతీ రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.4 మధ్యంతర డివిడెండ్‌ను అందించడానికి సంస్థ బోర్డు ఆమోదం తెలిపింది. ఫిబ్రవరి 21వ తేదిని రికార్డ్ తేదిగా పేర్కొంది. ఆ తర్వాత 30 రోజుల్లోగా డివిడెండ్‌ను చెల్లించనుంది. దేశంలో రెండు డజన్ల పైగా బీమా కంపెనీలు ఉన్నప్పటికీ.. ఇప్పటికీ తొలి ఏడాది ప్రీమియం ఆదాయంలో ఎల్ఐసి 58.90 శాతం మార్కెట్ వాటాతో మార్కెట్ లీడర్‌గా కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది మాసాల్లో ఎల్ఐసి నికర లాభాలు రూ.26,913 కోట్లుగా నమోదయ్యాయి.
2022-23 అదే తొలి తొమ్మిది మాసాల్లోరూ.22,969 కోట్ల లాభాలు ప్రకటించింది. 2023 డిసెంబర్ నాటికి గడిచిన తొమ్మిది మాసాల్లో సంస్థ మొత్తం వ్యక్తిగత వ్యాపార ప్రీమియం రూ.2 లక్షల కోట్ల నుంచి రూ.2.09 లక్షల కోట్లకు పెరిగింది.




స్టాక్ మార్కెట్‌లో ఎల్ఐసి షేర్ దూసుకుపోతుంది. గురువారం బిఎస్ఇలో 5.86 శాతం పెరిగి రూ.1,106.25 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఏకంగా 9.51 శాతం ఎగిసి రూ.1,144 గరిష్ట స్థాయి వద్ద నమోదయ్యింది.
సంస్థ మార్కెట్ విలువ రూ.6.99 లక్షల కోట్లకు ఎగిసింది. దీంతో దేశంలోనే అగ్రశ్రేణీ 5 స్టాక్స్ సరసన చేరింది. ఇంతక్రితం ఈ స్థానంలో ఉన్న ఐసిఐసిఐ బ్యాంక్‌ను దాటేసింది. ఎల్ఐసి షేర్ రూ.1,144కు చేరిన సమయంలో మార్కెట్ కాపిటలైజేషన్ ఏకంగా రూ.7.23 లక్షల కోట్లుగా చోటు చేసుకుంది. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల్లో టాప్-10లో ఉన్న రిలయన్స్ ఇండిస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.19.64 లక్షల కోట్లుగా ఉంది.

## 2027 నాటికి చైనాను మించి... భారత్‌లో చమురు డిమాండ్




**బెతుల్ (గోవా) :** దేశం హరిత ఇంధనాలపై ఎంతగా దృష్టి సారిస్తున్నా సమాంతరంగా శిలాజ ఇంధనాల డిమాండు కూడా పెరిగిపోతూనే ఉంది.
పెట్రోల్, డీజిల్ విక్రయాలు ఏ ఏటికాయేడు పెరిగిపోతూనే ఉన్నాయి. డిమాండ్‌లో వృద్ధి ఇలానే కొనసాగితే 2027 నాటికి మన దేశం ముడి చమురు డిమాండ్ వృద్ధిరేటులో చైనాను మించి పోతుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఈఏ) ఒక నివేదికలో తెలిపింది. గోవాలో జరుగుతున్న ఇండియా ఎనర్జీ వీక్ సదస్సులో ఇందుకు సంబంధించి "ఇండియన్ ఆయిల్ మార్కెట్ ఔట్‌లుక్, 2030" పేరుతో ఐఈఏ ఒక నివేదిక విడుదల చేసింది. రోజుకు 66.4 లక్షల బ్యారెళ్ల డిమాండ్ : గత ఏడాది మన దేశం రోజుకు సగటున 54.8 లక్షల బ్యారెళ్ల ముడి చమురుని పెట్రో ఉత్పత్తులుగా మార్చింది. ఇందులో 50 లక్షల బ్యారెళ్ల ఉత్పత్తులు దేశీయ వినియోగానికే సరిపోయాయి. 2030 నాటికి రోజువారీ ముడి చమురు డిమాండ్ 66.4 లక్షల బ్యారెళ్లకు చేరుకుంటుందని ఐఈఏ తెలిపింది. పెట్రో ఉత్పత్తుల వినియోగంలో ప్రస్తుతం మన దేశం అమెరికా, చైనా తర్వాత మూడో స్థానంలో ఉంది.
దేశంలో వీటి వినియోగం వేగంగా పెరుగుతోంది. అయితే దేశంలో ముడి చమురు ఉత్పత్తి అందుకు తగ్గట్టు పెరగడం లేదు. 2030 నాటికి రోజువారీ దేశీయ చమురు ఉత్పత్తి 5.4 లక్షల బ్యారెళ్లకు పడిపోతుందని అంచనా. దీంతో మన దేశ అవసరాల్లో 85 శాతం చమురును దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. గత ఏడాది రోజుకు సగటున 46 లక్షల బ్యారెళున్న చమురు దిగుమతులు 2030 నాటికి మరింత పెరిగి 58 లక్షల బ్యారెళ్లకు చేరుకుంటాయని ఐఈఏ అంచనా. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలు, పారిశ్రామిక వినియోగం ఇందుకు ప్రధాన కారణం. విద్యుత్ వాహనాల గురించి ఎంతగా ప్రచారం జరుగుతున్నా, అవి ఇంకా మధ్య తరగతి జనానికి అందుబాటు ధరల్లో లభించడం లేదు. దీంతో ఈవీల అమ్మకాలు ఇంకా ఆశించిన స్థాయిలో లేవు. ప్రస్తుతం దేశంలో అమ్ముడవుతున్న టూ వీలర్లు, త్రీ వీలర్లలో ఒక శాతం కూడా ఈవీలు లేవు.
ఫోర్ వీలర్ల అమ్మకాల్లో మాత్రమే ఐదు శాతం వరకు ఈవీలు ఉన్నాయి. అది కూడా హై ఎండ్ కొనుగోలుదారుల కోసమే. ఈవీలు, ఇంధన సామర్థ్యం పెంపు, బయో ఇంధనాలను విస్తృతంగా వినియోగించడం ద్వారా మన దేశం రోజుకు ఐదు లక్షల బ్యారెళ్ల చమురును ఆదా చేసే అవకాశం ఉందని ఐఈఏ అంచనా. ఇందులో రెండు లక్షల బ్యారెళ్ల ముడి చమురు ఒక్క ఈవీల వాడకం ద్వారానే పొదుపు చేయవచ్చని తెలిపింది. పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధి కోసం ప్రభుత్వ రంగంలోని ఓఎన్‌జీసీ, ఎన్‌టీపీసీ చేతులు కలిపాయి.

## ఈ యాప్ యూజర్లకు ఆఫర్లే ఆఫర్లు....

Apollo HOSPITALS

**న్యూఢిల్లీ :** ప్రముఖ డిజిటల్ పేమెంట్స్ యాప్ భీమ్ తమ యూజర్లకు సరికొత్త ఆఫర్లను ప్రకటించింది. రూ. 750 వరకు క్యాష్‌బ్యాక్ అందిస్తోంది. ఈ ఆఫర్లు పొందడానికి కొన్ని వారాల సమయం మాత్రమే ఉంది. యూజర్ బేస్ పెంచుకునేందుకు మొదట్లో గూగుల్ పే అందించినట్టుగానే భీమ్ యాప్ కూడా విభిన్న క్యాష్‌బ్యాక్ ఆఫర్లను అందిస్తోంది. ఇందులో రూ. 750 వరకు క్యాష్‌బ్యాక్ అందించే రెండు రకాల ఆఫర్లు ఉన్నాయి. వీటితో పాటు అదనంగా 1 శాతం క్యాష్ బ్యాక్ వచ్చే మరో ఆఫర్ కూడా ఉంది.
భీమ్ యాప్‌లో ఈ క్యాష్‌బ్యాక్ ఆఫర్లు మార్చి 31 వరకు అందుబాటులో ఉంటాయి. అయితే ఈ క్యాష్ బ్యాక్ క్రెడిట్ అయ్యేందుకు 7 వారాల కన్నా ఎక్కువ సమయం పడుతుందని గమనించాలి. ఆఫర్లను మరింత కాలం పొడిగించే అవకాశం ఉందా అన్నదానిపై స్పష్టత లేదు. ఫుడ్ ఆర్డర్లు, ట్రావెల్ చేసే యూజర్లు భీమ్ యాప్ ద్వారా రూ. 150 క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. ఈ యాప్ ద్వారా ఫుడ్ ఆర్డర్లు, ట్రావెల్ ఖర్చులు అంటే రైల్వే టిక్కెట్ బుకింగ్‌లు, క్యాబ్ రైడ్‌లు, మర్చంట్ యూపీఐ క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించే రెస్టారెంట్ బిల్లులపై రూ. 100 మించి లావాదేవీలు చేస్తే రూ. 30 ఫ్లాట్ క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. ఈ ఆఫర్‌ను కనీసం 5 సార్లు క్లెయిమ్ చేసుకోవచ్చు. తద్వారా గరిష్టంగా రూ. 150 క్యాష్‌బ్యాక్ అందుకోవచ్చు. ఇక రూ. 600 క్యాష్‌బ్యాక్ అందించే మరో ఆఫర్ కూడా ఉంది. రూపే క్రెడిట్ కార్డులను భీమ్ యాప్‌నకు లింక్ చేసుకోవడం ద్వారా ఈ ఆఫర్ పొందవచ్చు. అన్ని మర్చంట్ యూపీఐ పేమెంట్లపై రూ. 600 క్యాష్‌బ్యాక్ రివార్డ్‌ను అందుకోవచ్చు.

## కష్ట పడకుండా రూ. కోట్లు సంపాదించే బిజినెస్ ఐడియా.. కావాల్సిందల్లా కాస్త సహనం మాత్రమే



ఎవరికి వారు తమదైన మార్గంలో ఏదో ఒక సైడ్ బిజినెస్ ఏర్పాటు చేసుకొని అదనపు ఆదాయాన్ని సంపాదిస్తుంటారు. ఇది వ్యక్తుల అభిరుచులు, నైపుణ్యాలను బట్టి మారుతోంది. ఈ క్రమంలో మరొక లాభదాయక మార్గాన్ని మీకు తెలియజేస్తున్నాం. అదే అగ్రి-బిజినెస్. అదేంటి కొత్తగా ఉందనుకుంటున్నారా? అవునండి.. ఇది వ్యవసాయాధారిత వ్యాపారం. అదేంటంటే గంధపు చెక్క(శాండల్ వుడ్) ఉత్పత్తి. ఆర్థికంగా బాగా ఎదగాలి అని కచ్చితమైన తలంపుతో ఉన్నవారు కేవలం ఉద్యోగంపైనే ఆధారపడితే అది సాధ్యం కాకపోవచ్చు. అందుకు తప్పనిసరిగా అదనపు ఆదాయమార్గం ఉండి తీరాల్సిందే. మీ సంపాదన నుంచి మీ ఖర్చులు, అవసరాలు, ఇష్టాలు, పొదుపులకు పోగా మిగిలేది ఏమీ ఉండదు. అందుకే ఏదైనా ఇతర ఆదాయార్జన మార్గం ఉండాల్సిన అవసరాన్ని నిపుణులు సైతం నొక్కి చెబుతున్నారు. దీనిని తెలుసుకున్న కొందరు ఫ్రీలాన్సింగ్ చేస్తుంటారు. మరికొందరు ఆన్ లైన్ బిజినెస్ లు చేస్తుంటారు.. ఇంకొందరు రియల్ ఎస్టేట్ లో తిరుగుతుంటారు. ఎవరికి వారు తమదైన మార్గంలో ఏదో ఒక సైడ్ బిజినెస్ ఏర్పాటు చేసుకొని అదనపు ఆదాయాన్ని సంపాదిస్తుంటారు. ఇది వ్యక్తుల అభిరుచులు, నైపుణ్యాలను బట్టి మారుతోంది. ఈ క్రమంలో మరొక లాభదాయక మార్గాన్ని మీకు తెలియజేస్తున్నాం. అదే అగ్రి-బిజినెస్. అదేంటి కొత్తగా ఉందనుకుంటున్నారా? అవునండి.. ఇది వ్యవసాయాధారిత వ్యాపారం. అదేంటంటే గంధపు చెక్క(శాండల్ వుడ్) ఉత్పత్తి. దీనికి మన సమాజంలో అధిక విలువ ఉంటుంది. అదే సమయంలో విలక్షణమైన సువాసనకు ప్రసిద్ధి చెందింది.
అయితే ఈ పరిశ్రమలో విజయం సాధించడానికి కొంత సహనం అవసరం. ఈ నేపథ్యంలో శాండల్ వుడ్ ప్లాంటేషన్ బిజినెస్ గురించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. గంధపు తోటల వ్యాపారానికి మొదటిగా నిర్దిష్ట నేలను ఎంచుకోవాలి. అలాగే వాతావరణ పరిస్థితులను అంచనా వేస్తూ తగిన ఉష్ణమండల లేదా ఉపఉష్ణమండల స్థానాలను జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాలి. ఎందుకంటే ఇవి ఉత్పత్తిని ప్రభావితం చేస్తాయి. జన్యు వైవిధ్యం, నాణ్యతను నిర్ధారించడానికి అధిక-నాణ్యత గల విత్తనాలు లేదా మొలకలను ఎంపిక చేసుకోవాలి. సాధారణంగా వీటిని ప్రధాన తోటల్లో వేసే ముందు

# తూనీగ పాండే..!



బాలీవుడ్ నటవారసురాళ్లలో అనన్య పాండే ప్రత్యేకత గురించి తెలిసిందే. నేటి జనరేషన్ లో స్పీడ్ ఉన్న ఫ్యాషనిస్టాగా ఇప్పటికే యూత్ గుండెల్లో నిలిచింది. లుక్ పరంగా ఈ భామ నిరంతర ప్రయోగాలు అందరినీ ఆకర్షిస్తున్నాయి. తాజాగా అనన్య తూనీగ వేషం అభిమానులను ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవల ప్యారిస్ లో ర్యాంప్ పై నడిచిన అనన్య ఒక ప్రత్యేకమైన డిజైనర్ లుక్ తో షాక్ వేవ్స్ పంపింది. ఒక అందమైన తూనీగ తన ఎద అందాలను కప్పి ఉంచే ఆ దృశ్యం ఎంతో ముగ్ధ మనోహరంగా కనిపించింది. ఎంపిక చేసుకున్న డిజైన్ యూనిక్ నెస్ తో కట్టి పడేసింది. ఈ డ్రెస్ ని రూపొందించినది ప్రముఖ బాలీవుడ్ ఫ్యాషన్ డిజైనర్ రాహుల్ మిశ్రా. దీనికి స్ఫూర్తి క్రిమి కీటకాలు అని అతడు వెల్లడించాడు. అనన్య తాజాగా తన పారిస్ ట్రిప్ నుంచి కొన్ని అద్భుతమైన ఫోటోలు, వీడియోను షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. అనన్య దీనికి అందమైన క్యాప్షన్ ని కూడా ఇచ్చింది. "ఇది అలాంటి క్షణం! పారిస్ కోచర్ వీక్‌లో రాహుల్ మిశ్రా కోసం వాకింగ్" అంటూ సీతాకోక చిలుక, ఫ్లై, తూనీగ సహా ఇతర కీటకాల ఈమోజీలను షేర్ చేసింది. మన పర్యావరణంలోని కీటకాలు సరీసృపాలతో జీవితాన్ని పంచుకోవడంలోని ఆనందం వేరు. అందరి దృష్టిని ఆకర్షించే సూపర్‌హీరోస్ (క్రిమి కీటకాలు) సేకరణ వెనుక ఉన్న ఆలోచన నాకు బాగా నచ్చింది. గ్రహం మీద మన జీవితాలను నిర్మించుకునే ప్రయత్నంలో కీటకాల ఆవాసాలను స్వాధీనం చేసుకుని వాటిని అంతరించిపోయేలా మానవాళి చేసి ఉండవచ్చు" అని వ్యాఖ్యానించింది పాండే గాళ్. నిజానికి ఇది ఆలోచింపజేసే అద్భుతమైన థాట్. మనుషులు తమ ఇండ్లను నిర్మించుకునేందుకు పక్షులు, జంతువుల నివాసాలను కబ్జా చేస్తున్న వైనం భయపెడుతోంది.



# మరో హీరోయిన్ ఈ మరాఠీ బ్యూటీనా.. ఫొటోలు వైరల్






యంగ్ టైగర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'దేవర'. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ. కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాపై ఎలాంటి అంచనాలు ఉన్నాయో తెలియంది కాదు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా మరాఠీ బ్యూటీ శ్రుతి మరాటే సెలక్ట్ అయిందంటూ వార్తలు వినిపిస్తున్నాయి.

యంగ్ టైగర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'దేవర'. ఈ సినిమాపై ఎలాంటి అంచనాలు ఉన్నాయో తెలియంది కాదు. 'ఆర్ఆర్ఆర్' తర్వాత తారక్ చేస్తున్న ఈ సినిమాపై కొరటాల శివ కూడా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రీసెంట్‌గా ఈ సినిమాకు సంబంధించి విడుదలైన టీజర్.. ఓ రేంజ్‌లో సంచలనాన్ని క్రియేట్ చేసింది. ఏప్రిల్ 5న విడుదల అంటూ అఫీషియల్‌గా వార్తలు వచ్చినప్పటికీ.. వాయిదా పడే అవకాశం ఉందనేలా కొన్ని రోజులుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక తాజాగా మరో వార్త 'దేవర'ను ట్రెండింగ్‌లోకి తెచ్చింది. అదేమంటే.. ఈ సినిమాలో రెండో హీరోయిన్‌గా మరాఠీ బ్యూటీ నటించబోతోందంటూ.. ఆ భామకు సంబంధించిన ఫొటోలు సోషల్ మాధ్యమాలలో వైరల్ అవుతుండటంతో.. 'దేవర' ఒక్కసారిగా వార్తలలో హైలెట్ అవుతున్నాడు. 'దేవర' సినిమాలో ఎన్టీఆర్ డ్యూయల్ రోల్ చేస్తున్నారట. అందులో ఓ పాత్రకి బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ అయితే.. రెండో పాత్రకి మరాఠీ బ్యూటీ శ్రుతి మరాటే హీరోయిన్ అనేలా టాక్ మొదలైంది. అయితే మేకర్స్ నుంచి ఈ విషయమై అధికారిక సమాచారం మాత్రం రాలేదు. ఎన్టీఆర్ ఫ్యాన్ పేజీలలో మాత్రం శ్రుతి మరాటే ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఇది నిజం కాదు అనడానికి వీలు లేకుండా.. శ్రుతి మరాటే కూడా తన ఇన్‌స్టా స్టేటస్‌లో ఎన్టీఆర్ ఫ్యాన్ పేజీని పోస్ట్ చేయడం విశేషం. ఈ విషయమై అఫీషియల్ ప్రకటన ఎప్పుడొస్తుందనేది చూడాలి.

ఇదిలా ఉంటే.. కొందరు నెటిజన్లు, ఎన్టీఆర్ అభిమానులు.. శ్రుతి మరాటే ఫొటోలను చూసి.. జాన్వీ కంటే ఈ భామ బాగుంది.. ఈమెనే మెయిన్ హీరోయిన్‌ని చేయండి అంటూ టీమ్‌కి సలహాలు కూడా ఇస్తున్నారు. కొందరు లక్కీ ఛాన్స్ కొట్టేశావ్ పో.. అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇలా ఈ భామ ఫొటోలు ప్రస్తుతం టాక్ ఆఫ్ ద టాలీవుడ్‌గా మారాయి. బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ విలన్‌గా నటిస్తోన్న ఈ చిత్రాన్ని నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ. కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుద్ సంగీత సారథ్యం వహిస్తుండగా శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా వర్క్ చేస్తున్నారు.

# అలాంటి పాత్ర కోసం ఎదురు చూస్తున్నా...



విలక్షణ నటి, నేషనల్ అవార్డ్ విన్నర్ ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'భామాకలాపం 2'. ఫిబ్రవరి 16 నుంచి ఈ మూవీ నేరుగా ఆహాలో రిలీజ్ అవుతుంది. సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్ కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీ ట్రైలర్‌ను విజయవాడలోని రెయిన్ ట్రీ పార్క్ కమ్యూనిటీలో రిలీజ్ చేశారు. ఆ కమ్యూనిటీలో ఉండే మహిళలు అందరూ ఎంతో ఉత్సాహంగా ఈ ట్రైలర్ విడుదల వేడుకలో పాల్గొని.. ప్రియమణి, సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్‌తో మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ప్రియమణి మాట్లాడుతూ.. 'భామాకలాపం' పెద్ద సక్సెస్ అయ్యింది. 'భామాకలాపం 2'ని కూడా పెద్ద సక్సెస్ చేయాలని ప్రేక్షకుల్ని కోరుకుంటున్నాను. క్రైమ్, థ్రిల్లర్, సస్పెన్స్, కామెడీ.. ఇలా అన్ని అంశాలు ఈ చిత్రంలో ఉన్నాయి. ఓటీటీలకు విశేష స్పందన వస్తుండటంతో ఆహా కోసం ఈ సినిమా చేశాము. ఫిబ్రవరి 16న స్ట్రీమింగ్‌కు వస్తున్న ఈ సినిమా తప్పకుండా అందరినీ మెప్పిస్తుంది. ఇక నాకు పూర్తి స్థాయి విలన్ రోల్ చేయాలని ఎప్పటి నుంచో కోరిక ఉంది. అలాంటి పాత్ర కోసం ఎదురు చూస్తున్నాను. 'నరసింహ' చిత్రంలో రమ్యకృష్ణ చేసిన పాత్ర అంటే నాకు ఎంతో ఇష్టం, హీరోతో సమానంగా ఉండే విలన్ పాత్రని నేను పోషించాలని అనుకుంటున్నాను. హిందీలో నటించిన 'ఆర్టికల్ 370', అజయ్ దేవగన్‌తో నటించిన 'మైదాన్' విడుదలకు సిద్ధమవుతున్నాయని చెప్పుకొచ్చారు. ఈ సినిమాలో నటించడం పట్ల సీరత్ కపూర్, శరణ్య ప్రదీప్ సంతోషం వ్యక్తం చేశారు.

'భామాకలాపం 2' ట్రైలర్‌ను విషయానికి వస్తే... అనుపమ (ప్రియమణి) తన సొంత యూట్యూబ్ ఛానల్‌లో వంటల కార్యక్రమాన్ని నిర్వహించే ఓ మహిళగా కనిపిస్తుంది. ఆమె ఊహించని పరిస్థితుల్లో ఓ సమస్యలో చిక్కుకుంటుంది. మరో వైపు నార్కోటిక్ డిపార్ట్‌మెంట్ డ్రగ్స్‌ను పట్టుకోవటానికి ప్రయత్నాలు చేస్తుంటుంది. అసలు డ్రగ్స్ మాఫియా ఎలాంటి పథకం వేసింది. దాన్ని నార్కోటిక్ డిపార్ట్‌మెంట్ ఎలా గుర్తించింది.. దాన్ని అరికట్టడానికి ఏం చేసింది? మరో వైపు అనుపమ ఎలాంటి సమస్యలో చిక్కుకుంది. ఆమెకు, కీలక పాత్రలో నటించిన సీరత్ కపూర్ పాత్రకు ఉన్న లింకేంటి? అనే విషయాలను తెలుసుకోవాలంటే ఫిబ్రవరి 16న ఆహాలో డైరెక్ట్‌గా స్ట్రీమింగ్‌కి వస్తున్న ఈ 'భామాకలాపం 2' సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. ఆహా స్టూడియోస్‌తో కలిసి బాపినీడు, సుధీర్ ఈదర అసోసియేషన్ డ్రీమ్ ఫార్మర్స్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అభిమన్యు తడిమేటి దర్శకత్వం వహించారు.

# గ్రామీణ బ్యాంకుకు కన్నం వేసిన హీరో.. ఫన్నీగా 'చౌర్య పాఠం' టీజర్

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజతో 'ధమాకా' వంటి హిట్ కొట్టిన దర్శకుడు త్రినాథరావు నక్కిన. ఇప్పుడు ఆయన నిర్మాతగా మారి తెరకెక్కిస్తున్న చిత్రం 'చౌర్య పాఠం'. యంగ్ హీరో ఇంద్ర రామ్ కథానాయకుడిగా వస్తున్న ఈ సినిమాకు నిఖిల్ గొల్లమారి దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే విడుదల కానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ గమనిస్తే.. గ్రామంలో ఉన్న ఓ బ్యాంకును దోపిడీ చేయడానికి హీరో తన గ్యాంగ్‌తో చేసే ప్రయత్నమే ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. అయితే హీరో తన గ్యాంగ్‌తో కలిసి బ్యాంకుకు కన్నం వేస్తారా లేదా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక టీజర్ మొత్తం ఫుల్ ఫన్ ఎంటర్‌టైనర్‌గా సాగింది. డైలాగ్?లు కూడా చాలా క్యాచిగా ఉన్నాయి. దేవ్ జండ్ బ్యాక్




గ్రౌండ్ మ్యూజిక్ కూడా ఆకట్టుకుంది.



కుమారి 21ఎఫ్ తో హెబ్బా పటేల్ కి యూత్ లో సూపర్ ఫాలోయింగ్ రాగా అమ్మడు అమ్మడు సెలెక్ట్ చేసుకున్న సినిమాల వల్ల కెరీర్ గ్రాఫ్ పడిపోయింది. ఆ టైం లో సరైన కథలు ఎంపిక చేసుకుని ఉంటే కచ్చితంగా హెబ్బా ఇప్పుడు ఉన్న క్రేజ్ కన్నా డబుల్ ట్రిపుల్ సంపాదించేది. ఇప్పటికీ హెబ్బా పటేల్ సినిమా అంటే ఆడియన్స్ లో ఎంతోకొంత అటెన్షన్ ఉంది. అయితే ఈమధ్య అసలేమాత్రం అవకాశాలు లేని టైం లో అమ్మడు స్పెషల్ సాంగ్స్, కెమియో రోల్స్ చేస్తూ వచ్చింది. అలాంటివి చేయడం వల్ల హెబ్బా కెరీర్ కు హెల్ప్ అవ్వక పోగా ఇంకా ఆమె గ్రాఫ్ పడిపోయేలా చేశాయి. సోలోగా హెబ్బా పటేల్ కు ఈ టైం లో ఛాన్స్ ఇస్తారా అనుకుంటున్న టైం లో బాల శేఖరుని డైరెక్షన్ లో ఒక సినిమాతో అవకాశం అందుకుంది. 30 వెడ్స్ 21 వెబ్ సీరీస్ హీరో చైతన్య రావు లీడ్ రోల్ లో నటిస్తున్న హనీమూన్ ఎక్స్ ప్రెస్ సినిమాలో హెబ్బా పటేల్ హీరోయిన్ గా నటిస్తుంది. ఇందులో ట్రెడిషనల్ గానూ, హాట్ హాట్ గాను నటించనట్లు టాక్.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301. and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com